# అభివృద్ధిని ఆదరించి పట్టం కట్టాలి



వరంగల్,నవంబరు6 : పదేండ్ల ప్రస్థానంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ఆదరించి పట్టం కట్టాలని, తన బలం..బలగం నియోజకవర్గ ప్రజలేనని పరకాల ఎమ్మెల్యే అన్నారు. సంగెం మండలం తిమ్మాపూర్, గాంధీనగర్ గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. పార్టీ శ్రేణులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా పూలవర్షం కురిపించారు. మహిళలు మంగళహారతులతో కుంకమదిద్దారు. కోలాటలతో అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని ఒక్కొక్కటిగా వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోనే కాకుండా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేసేది ఒక్క బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోనే కాంగ్రెస్ పార్టీ కాపీ కొట్టిందన్నారు. మీ అందరి సహకారంతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. మండలంలోని కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో ఏర్పాటవుతున్న కంపెనీలలో నియోజకవర్గానికి చెందిన మహిళలకు, యువతకు ఉద్యోగాల నియామకంలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి దీవిస్తే మరింత అభివృద్ధికి కృషి చేస్తానని, మీకు అండగా ఉంటానని తెలిపారు.

# కేసీఆర్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం



హైదరాబాద్,నవంబరు 6 : ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రయాణిస్తున్న హెలిక్యాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. అప్రమత్తంగా వ్యవహరించిన పైలెట్ వెంటనే లోపాన్ని గుర్తించి హెలిక్యాప్టర్‌ను తిరిగి ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌కు క్షేమంగా మళ్లించాడు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం నుంచి హెలిక్యాప్టర్‌లో దేవరకద్రకు బయలుదేరిన కాసేపటికే ఈ ఘటన చోటుచేసుకుంది. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని దేవరకద్ర, నారాయణపేట, మక్తల్, గద్వాల్ నియోజకవర్గాల్లో? జరిగే ప్రజా ఆశీర్వాద సభల్లో ఇవాళ సీఎం కేసీఆర్ ఓటర్లను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. హెలిక్యాప్టర్‌లో సాంకేతిక లోపంతో ఆయన పర్యటన ఆలస్యమైంది. అయితే సీఎం తన పర్యటనను రద్దు చేసుకోలేదని, మరో హెలిక్యాప్టర్ రాగానే యథావిధిగా కొనసాగిస్తారని అధికారులు తెలిపారు.

# మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నామినేషన్ దాఖలు



పాలకుర్తి,నవంబరు6 : బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నామినేషన్ దాఖలు చేశారు. పాలకుర్తిలోని తహశీల్దార్ కార్యాలయంలో మొదటి సెట్ నామినేషన్ సమర్పించారు. అంతకుముందు సోమేశ్వర శ్రీ లక్ష్మి నరసింహ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆయన.. పట్టణంలో భారీ ర్యాలీ తీశారు. కార్యర్తలు, అభిమానులతో కలిసి తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు 1994 నుంచి వరుసగా ఎమ్మెల్యేగా ఎన్నికవుతూ వస్తున్నారు. 1994లో తొలిసారి వర్ధన్నపేట నుంచి గెలుపొంది అసెంబ్లీలో అడుగుపెట్టారు. 1999, 2004లో కూడా అదే నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. అయితే 2009లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో వర్ధన్నపేట ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానంగా మారింది. అప్పటివరకు ఉన్న చెన్నూరు నియోజకవర్గం పాలకుర్తిగా అవతరించింది. 2009 సాధారణ ఎన్నికల్లో దయాకర్ రావు పాలకుర్తి నుంచి పోటీ చేసి నాలుగోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2014, 2018లో కూడా పాలకుర్తి నుంచి విజయం సాధించారు.

# యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నరసింహ స్వామివారికి ప్రత్యేక పూజలు

### త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి



యాదగిరిగుట్ట,నవంబరు6 : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నరసింహ స్వామివారిని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి దర్శించుకున్నారు. సోమవారం ఉదయం కుటుంబ సమే తంగా యాదా ద్రికి చేరుకున్న ఇంద్రసేనారెడ్డి.. స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వారిని వేదపండితులు ఆశీర్వదించగా, ఆలయ ఈవో గీతా.. తీర్థప్రసాదాలు అందజేశారు. బీజేపీ సీనియర్ నేత అయిన ఇంద్రసేనా రెడ్డి.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. బీజేపీ నుంచి 1983, 1985, 1999లో మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అక్టోబర్ 18న త్రిపుర గవర్నర్‌గా నియమితులయ్యారు. అదే నెల 26న గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

# నాగర్ కర్నూల్‌లోతల్లీ కూతుళ్లు మృతి

నాగర్‌కర్నూల్,నవంబరు6 : బట్టలు ఉతకడానికి చెరువుకు వెళ్లిన తల్లీకూతుళ్లు మృతి చెందారు. ఈ ఘటన నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని నాగనోలు గ్రామంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. నాగనోలు గ్రామానికి చెందిన నారమ్మ(55), ఆమె కూతురు సైదమ్మ(37) శనివారం బట్టలు ఉతకడానికి సమీపంలోని చెరువులోకి వెళ్ళగా ప్రమాదవశాత్తు చెరువులో పడ్డారు. గమనించిన స్థానికులు కాపాడే ప్రయత్నం చేసిన ఫలితం లేకపోయింది. ఆదివారం వారి మృతదేహాలను వెలికి తీశారు. సైదమ్మ భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

# మహమ్మద్ అజారుద్దీన్‌పై నాలుగు కేసులు



హైదరాబాద్,నవంబరు6 : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ నేత మహమ్మద్ అజారుద్దీన్‌పై నాలుగు కేసులు నమోదయ్యాయి. హెచ్‌సీఏ లో భారీ అవినీతి జరిగిందని ఆయన ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో రాచకొండ పోలీసులు అజారుద్దీన్‌పై నాలుగు కేసులు నమోదు చేశారు. మరోవైపు తనపై నమోదైన నాలుగు కేసుల్లో బెయిల్ కోసం మల్కాజ్‌గిరి కోర్టును ఆయన ఆశ్రయించారు.హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఉప్పల్ స్టేడియంలో వివిధ సామగ్రి కొనుగోళ్లలో కోట్ల రూపాయల గోల్ మాల్ జరిగిందని అజారుద్దీన్‌పై ఆరోపణలు వచ్చాయి. హెచ్‌సీఏలో కోట్ల రూపాయల నిధులు గోల్‌మాల్ చేశారని.. టెండర్ల పేరుతో థర్డ్ పార్టీకి నిధులు కట్టబెట్టారని అజారుద్దీన్‌పై కేసు నమోదు అయింది. అగ్నిమాపక పరికరాలు, క్రికెట్ బంతులు, బకెట్ కుర్చీలు, జిమ్ సామాగ్రితో సహా అనేక పరికరాల కొనుగోలు వ్యవహారంలో అవకతవకలు జరిగినట్లు తేలడంతో రాచకొండ పోలీసులు ఆయనపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. మరోవైపు నవంబర్ 30న జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి అజారుద్దీన్ సిద్ధమైన విషయం తెలిసిందే. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి ఆయన పోటీ చేయాలని భావిస్తున్నారు.

# చిల్లర మాటలకు లొంగిపోవద్దు : మంత్రి కేటీఆర్

### సీఎం కేసీఆర్ పాలనలో ఎటుచూసినా తాగు, సాగునీరు



సిరిసిల్ల,నవంబరు6 : కాంగ్రెస్ పార్టీ చిల్లర మాటలకు లొంగి పోతే ఆగమైపోతామని మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికలు రాగానే ఆగం కావొద్దని, ప్రజలు ఒక్కసారి ఆలోచించారని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ టెక్ సెల్‌వింగ్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈసందర్భంగా పలువురు నేతలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గులాబీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ సిఎం పాలనలో ఎటూ చూసినా సాగునీరు, తాగురు సమృద్ధిగా కరెంటు, సుభిక్షంగా పంటలు పండుతున్నాయని, కడుపునిండా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ తొమ్మిదిన్న రేండ్లలో సీఎం కేసీఆర్ ఒక్కసారి కూడా కులాల పేరుతో కుం పట్లు పెట్టలేదని, మతాల పేరుతో మంటలు పెట్టలేదని చెప్పా రు. ప్రాంతం పేరుతో పంచాయతీలు పెట్టే ప్రయత్నం చేయలే దని తెలిపారు. అభివృద్ధే కులంగా, సంక్షేమమే మతంగా పరిపాలన సాగించారని వెల్లడించారు. అలాంటి నాయకుడిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. బీఆర్ఎస్‌ను ఓడించేందుకు చాలా మంది చా లా ప్రయత్నాలు, ప్రయోగాలు చేస్తున్నారని విమర్శించారు. మన బతుకులుబాగుచేసిన,తాగునీరు,సాగునీరుఇచ్చి మన కండ్లముందే వ్యవసాయాన్ని బాగుచేసిన కేసీఆర్ గురించి తప్ప మరొకరి గురించి ఆలోచించాల్సి అవసరం లేదన్నారు. కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్, బీజేపీ చేతిలో పెడితే ఆగమైతదని చెప్పారు. ఈ ఎన్నిల్లో సిరిసిల్ల నుంచి మొదలయ్యే జైత్రయాత్రతో రాష్ట్రంలో బీఆర్ఎస్ సెంచరీ దాటాలని, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. సిరిసిల్ల జిల్లాలోని నాలుగు జిల్లాలో మళ్లీ గులాబీ జెండా ఎగరాలని చెప్పారు. కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమన్నారు. ఏది మంచి, ఏది చెడో సిరిసిల్ల ప్రజలకు తెలుసని మంత్రి కేటీఆర్ అన్నారు.

# కొడంగల్లు ప్రజలు ఆలోచన చేయాలి : రేవంత్



వికారాబాద్,నవంబరునవంబరు6 : నామినేషన్ వేసేందుకు తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌కు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేరుకున్నారు. ఆయనకు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాద బలంతో ముందుకు నడుస్తున్నానన్నారు. కొడంగలు ప్రజలు తనకు ఇచ్చిన హోదా, పదవి మీదేనన్నారు. కొడంగల్ ప్రతి బిడ్డా పీసీసీ అధ్యక్షుడేనని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కొడంగల్‌ను గజ్వేల్.. సిరిసిల్ల.. సిద్దిపేట లాగా అభివృద్ధి చేస్తామని.. కృష్ణా నీటిని తెస్తామని చెప్పి గెలిచారన్నారు. ఆ మాటలు నమ్మి గురునాథ్ రెడ్డి బీఆర్ఎస్‌కు సపోర్ట్ చేశారని.. కానీ అవన్నీ మోసపు మాటలుగానే మిగిలాయన్నారు. గొల్ల కురుమలు డీడీలు కట్టారు కానీ ఒక్క గొర్రె కూడా ఇవ్వలేదని రేవంత్ తెలిపారు. "2009లో కరీంనగర్ నుంచి కేసీఆర్ పారిపోయి పాలమూరుకు వస్తే మేము కడుపులో పెట్టుకుని గెలిపించినం. కొడంగల్ నుంచి పోటీ చేయమని నేను కేసీఆర్‌కు సవాల్ విసిరితే.. ఇక్కడ ఇచ్చిన ఒక్క మాట కూడా నెరవేర్చలేదు.కనుక ఇక్కడి నుంచి కేసీఆర్ పోటీ చేయడం లేదు. ఈ ఎన్నికలు మన కొడంగల్‌కు ప్రత్యేక గుర్తింపును తెస్తాయి. మనను చరిత్రలో నిలబెడతాయి. ఇక్కడి ఎమ్మెల్యే ఒక్కసారి కూడా కొడంగల్ కోసం అసెంబ్లీలో అడగలేదు. మరి ఇపుడు ఓట్లు ఎట్లా అడుగుతాడు? కొడంగల్ కోసంనేను,గురునాథ్‌రెడ్డి.. నందారం కుటుంబం ఏకమయ్యాం. మీరంతా కూడా ఏకం కావాలి. కర్ణాటకలో పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్‌కు లక్షకు పైగా మెజారిటీ ఇచ్చారు. మరి ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి అంతకన్నా ఎక్కువగా మెజారిటీ ఇప్పించాలి. ఇక్కడ అన్ని అభివృద్ధి పనులు కోసం నేను బాధ్యత తీసుకుంటా" అని రేవంత్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



ధర్మపురి నవంబర్ 06(ప్రజా మంటలు ) : ధర్మపురి మండలం నేరెళ్ళ గ్రామం తెరాస నేతలు. రెడ్డవేని సత్యం పార్టీ నేరెళ్ళ ఎంపీటీసీ మరియు ధర్మపురి మండలం ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులుబీ రాజారపు రాజేశం మాజీ ఎంపిటిసి సభ్యులుబీ వేముల సురేష్ వన సంరక్షణ సమితి చైర్మన్ మర్రి బీరయ్య టిఆర్ఎస్ నాయకులుబీ అవుసుల శంకర్ బి ఆర్ ఎస్ నాయకులుబీ పాదం శేఖర్ టిఆర్ఎస్ నాయకులుబీ మామిడిపల్లి గోపాల్ బి ఆర్ ఎస్ నాయకులు ఎల్ఐసి ఏజెంట్‌బీ తదితరులు పట్టభద్రుల ఎమ్మెల్సీ శ్రీ తాటిపర్తి జీవన్ రెడ్డి గారి మరియు జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో నేరెళ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల గౌడ్ గారు, నేరెళ్ల గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు ఇంద్రాల మల్లేశం గారు తదితరులు పాల్గొన్నారు..

# స్పీడు పెంచిన కాంగ్రెస్సు

- ఎన్ని కుట్రలు చేసినా నా గెలుపు ఎవరూ ఆపలేరు : జగ్గారెడ్డి



హైదరాబాద్,నవంబరు6 : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి 70 సీట్లు పక్కా అని ఎమ్మెల్యే జగ్గారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ 15 తర్వాత కాంగ్రెస్ స్పీడ్ ఎవరూ ఆపలేరన్నారు. బీఆర్ఎస్ చెప్పుకోవడానికి ఏ అంశంపై లేక మళ్లీ తెలంగాణ వాదాన్నే ముందుకు తీసుకొస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి విష యంలో ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. సోనియా, రాహుల్, మల్లికార్జున ఖర్గే ఆలోచించి, అం దరి అభిప్రాయాలు తీసుకొని ముఖ్యమంత్రిని డిసైడ్ చేస్తారని వెల్లడిం చారు. కేసీఆర్ తొమ్మిది కిస్తీల ముఖ్యమంత్రి అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం మళ్ళీ రాదని బీఆర్ఎస్‌కు భయం, అనుమానం పట్టుకుందన్నారు. ఇది మాటల ప్రభుత్వమని గ్రామాల్లో చర్చ నడుస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని బీఆర్ఎస్‌కు అర్థమైందని.. కర్నాటక ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలను మిస్ గైడ్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధాలు చెప్పి బయటపడాలని కేసీఆర్ భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ అవారా పార్టీగా మారిందని ఎమ్మెల్యే తెలిపారు. 50 డ్యాములు కట్టిన కాంగ్రెస్ ఎక్కడ... ఒక్క డ్యామ్‌కే సినిమా చూపిస్తున్న బీఆర్ఎస్ ఎక్కడ అని అన్నారు. ఎన్నికల కోడ్ వచ్చేముందు అన్ని వాగ్దానాలు ఇచ్చారని.. ఒక్క జీవో కూడా బయటకి రాలేదని తెలిపారు. తెలంగాణ కోసం ఆత్మహత్య చేసుకున్న వాళ్ళ కుటుంబాల గూర్చి కేసీఆర్ ఆలోచించారా అని ప్రశ్నించారు. అమరుల కుటుంబాలను ప్రగతి భవన్ పిలిచి ఒక్క పూటైనా అన్నం పెట్టిండా అని నిలదీశారు. అమరుల కుటుంబాలను ఎందుకు పట్టించుకోలేదని అడిగారు. కొందరు అమాయకులను చంపి వాళ్ళ చేతిలో చిట్టిలు పెట్టిన వాళ్ళు ఎమ్మెల్యేలు, ఎంపీలు అయ్యారన్నారు. బీఆర్ఎస్ నాయకులు యూనివర్సిటీలకు ఎందుకు వెళ్ళలేక పోతున్నారని అన్నారు. ఎంఐఎం సినిమా హైదరాబాద్‌లోనే నడుస్తదని.. ఎంఐఎం, బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ రావద్దని మోదీ, కేసీఆర్ వ్యూహం రచిస్తున్నారన్నారు. కవిత జైలుకి వెళ్తదని బండి సంజయ్ రోజూ ఉపన్యాసాలు ఇచ్చారని.. కవిత అరెస్ట్ డ్రాప్ కాగానే బీజేపీ పని ఖతం అయిందన్నారు. నోరు విప్పినందుకే బండి సం జయ్ అవుట్ అయ్యార న్నారు. బీజేపీలో ఎవరైనా మాట్లాడితే బొంద పెడుతారని... కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛ ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. "కాంగ్రెస్ దగ్గర పైసలు లేవని.. అందరి దగ్గర బొక్కలు తెలినాయ్. నా దగ్గరికి ఐటీ వాళ్ళు వస్తే నా అప్పుల లిస్ట్ ఇచ్చేస్తా. ఐటీ వాళ్లే నాకు పైసలు ఇచ్చి వెళ్ళాలి. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కాంగ్రెస్‌ను ఒంటరి చేస్తున్నాయి. ముస్లింలకు ఓవైసీ బ్రదర్స్ ఏం చేశారు. సీఎం ఎవరుంటే వాళ్ళని గొప్ప ముఖ్యమంత్రి అనడం తప్పా ఓవైసీలకు ఏం రాదు. ముస్లింల కోసం ఓవైసీ ఏం చేయట్లేదని... అల్లా ఇదే చెప్పాడా?.. సచ్చిపోయాకా ఏం తీసుకెళ్లగలం? ఏడుగురు మజ్లిస్ ఎమ్మెల్యేలను ఓడగొట్టండి. మజ్లిస్ ఎమ్మెల్యేలను ఓడగొట్టి మాకు అధికారం ఇస్తే మీ జీవితాలను మార్చుతాం. దారుస్సలం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ" అంటూ వ్యాఖ్యలు చేశారు.మంత్రి హరీష్ రావుపై జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు. "నేను ఎవరి గురించి నెగెటివ్ మాట్లడను. మేం ఏం చేస్తామో అది చెప్తాం. ఎప్పుడు కొట్టాలో అప్పుడు కొడతా. ఆయన వంద పంచులు కొడితే నాకు ఒక్క పంచ్ చాలు. హరీష్ రావుకి సమయం వచ్చినప్పుడు సమాధానం చెప్తా. హరీష్ రావుకి నిద్ర కరు వైంది. హరీష్ రావుకి నిద్ర పట్టక పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడు" అం టూ మండిపడ్డారు. "నా బిడ్డనే నా అపోజిషన్. ప్రభుత్వం వస్తే చెప్పిన వన్నీ చేయాలని నా బిడ్డ చెప్పింది. నేను పని చేయకపోతే నా బిడ్డనే అడ్డం పడుతది. రేవంత్ మా పీసీసీ చీఫ్. నేను రేవంత్ అన్నదమ్ములం. ఉప్పు కారం తింటున్నాం కాబట్టి అప్పుడప్పుడు కోపాలు వస్తాయి. అన్నదమ్ములం పంచాయితీ పెట్టుకుంటాం. అవుతల వాడు వచ్చి మా మధ్యలోకి వస్తే ఎటాక్ చేస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది. సైలెంట్ ఓటింగ్ కాంగ్రెస్‌కు పడుతుంది. రాష్ట్రంలో నిషబ్ద విప్లవం వస్తుంది. 70 సీట్లలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. మా పాలసీలు కాపీ కొట్టి కేసీఆర్ మేనిఫెస్టో రిలీజ్ చేశారు" అంటూ జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# ప్రతి ఒక బీజేపీ కార్యకర్త కష్టపడి పని చేయాలని



ధర్మపురి నవంబర్ 06(ప్రజా మంటలు ) : ధర్మపురి మండల, పట్టణ బిజేపి కార్యకర్తల సమావేశంలో ధర్మపురి బీజేపీ అసెంబ్లీ అభ్యర్థి సోగల కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక బీజేపీ కార్యకర్త కష్టపడి పని చేయాలని, బీజేపీ సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకువెళ్ళి గెలుపు కు కృషి చేయా లని అని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫై ల్యాలను ప్రజలకు తెలిజేయలని అన్నారు. ధర్మపురి రూరల్ మండలం కమాలపుర్ గ్రామానికి చెందిన 20 మంది యువకులు కేంద్ర ప్రభుత్వ పథ కాలకు నరేంద్ర మోడీ పరిపాలన ఆకర్షితులై బిజెపి పార్టీలో చేయడం జరిగింది వారికి సొగాల కుమార్ బీజేపీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మం డల పట్టణ బిజెపినాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడిగడ్డలో నిర్మాణ పనులను చేపట్టిన ఎల్ అండ్‌టి సంస్థ



(కాశిరెడ్డి ఆదిరెడ్డి) హైదరాబాద్ నవంబర్ 06(ప్రజా మంటలు ) : తెలంగాణలో ఎన్నికలవేళ బిఆర్ఎస్ పార్టీకి తీరని కళంకం తెచ్చిపెట్టిన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్ల కుంగడానికి ఉత్పన్నమైన ఆంశాలను శాస్త్రీయంగా అధ్యయనం చేసేందుకు నీటిపారుదల శాఖ నిపుణులు దృష్టి సారించారు. కాపర్ డ్యాం నిర్మించి పిల్లర్ల అడుగుభాగం బలహీన పడేందుకు దోహదం చేసిన అంశాలను పరిశీలించి తీసుకునే చర్యలను విశ్లేషిస్తున్నారు. పిల్లర్ మధ్యలో క్రాక్ ఏర్పడడానికి పునాదుల బలహీనత తోపాటు నిర్మాణాలను పరిశీలించనున్నారు. ఈ మేరకు ఎల్లంపల్లి నుంచి అన్నారం మీదుగా వస్తున్న 30 వేల క్యూసెక్కుల నీటిని ఎప్పటికప్పుడు 74 గేట్ల ద్వారా కిందికి తర లిస్తున్నారు. ప్రస్తుతం 7వ బ్లాక్ లోని 20 పిల్లర్ తోపాటు గా కుంగిన పిల్లర్ల దగ్గర ఉన్న 10 మీటర్ల లోతు నీటిని దిగువకు తరలిస్తున్నారు.అలాగే ప్రాజెక్టు నిర్మించిన ఎల్ అండ్ టీ సంస్థకు చెందిన భారీ నిర్మాణ యంత్రాలు సంఘటన స్థలానికి తరలిస్తున్నారు.1672 మీటర్ల పొడవున్న ఈ ప్రాజెక్టులోని 7వబ్లాక్ సంబంధించిన 10 వ పిల్లర్ దగ్గరకు వరదనీరు చేరుకోకుండా కాపర్ డ్యాం నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు జరుగుతు న్నాయి.కేంద్ర డ్యాంసేఫ్టీ అథారిటీ ఒకవైపు నీటిపారుదల శాఖ మరో వైపు ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుకుంటుండగానే సంబంధిత ఇంజనీరింగ్ నిపుణులు పనుల్లో వేగం పెంచి విధులు నిర్వహిస్తున్నారు. సుమారు 350 మీటర్ల నుంచి 400 మీటర్ల పరిధిలో కాపర్ డ్యాం నిర్మించి నీటి ప్రవాహం 7వ బ్లాక్ కు చేరుకోకుండా కట్టడి చేసి పిల్లర్ల దగ్గర నిల్వ ఉన్న 10 మీటర్ల లోతు నీటిని పునాదులవరకు దిగువకు పంపించే ఏర్పాట్లు జరుగుతున్నాయి.ఈ నెలాఖరులోగా కాపర్ డ్యాం నిర్మాణం పూర్తి చేసి పిల్లర్లు కుంగడానికి దోహదపడ్డ అంశాలతో పాటు భారీ శబ్దం రావడానికి కారణాలను ఇంజనీరింగ్ నిపుణులు పరిశీలించనున్నారు. అయితే ప్రస్తుతం ఎన్నికల అనంతరం అవసరమైతే పిల్లర్లను 100 మీటర్లు ముందుకు జరిపి తిరిగి నిర్మించడమా? లేక ఉన్న పిల్లర్లను బలోపేతం చేయడమా? అనే అంశానికి స్పష్టత రానుంది.

# దేశరాజధాని ఢిల్లీలో భూకంపం

న్యూఢిల్లీ,నవంబర్6:నేపాల్‌లో 157 మందిని బలిగొన్న భూకంపం.. ఇప్పుడు ఢిల్లీని తాకింది. సాయంత్రం ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంతో సహా ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో భూ ప్రకంపనలు సంభవించాయి. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 5.6గా నమోదైందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. మూడు రోజుల్లో భూకంపాలు సంభవించడం ఇది రెండోసారి. ఢిల్లీలో భూమి కంపిం చడ ంతో ప్రజలు భయంతో ఇళ్లలో నుంచి బయ టకు పరుగులు తీశారు. అయితే ఈ ప్రమాదంలో ప్రాణ, ఆస్తి నష్టాలు జరగలేదని అధికా రులు తెలిపారు. నేపాల్ లో శుక్రవారం రాత్రి 11:30 గంటల ప్రాంతంలో 6.4 తీవ్రతతో భూకంపం సంభవించింది. నేపాల్ లో ఏర్ప డినప్రకంపనలు ఇప్పుడు ఢిల్లీకి వ్యాపించాయి.

# కాంగ్రెస్‌యే తెలంగాణ భవిష్యత్

(మొదటిపేజీ తరువాయి)

కర్ణాటక పీసీసీ అధ్యక్షుడికి లక్షా 20 వేల మెజార్టీ వచ్చిందని, కొడంగల్ తనకు అంతకంటే ఎక్కువ మెజార్టీ ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ అధిష్టానం తనకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చింది ప్రజల కోసమేనని, తన కోసం కాదని అన్నారు. కొడంగల్ లో గతంలో బీఆర్ఎస్ ను గెలిపించినా అభివృద్ధి జరగలేదని విమర్శించారు.

'కొడంగల్ లో పోటీ చేయాలని కేసీఆర్, కేటీఆర్ కు సవాల్ విసిరినా స్వీకరించలేక పోయారు. ఐదేళ్లలో ఏమైనా అభివృద్ధి జరిగిందా.? కొడంగల్ ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ మళ్లీ ఓట్లు ఎలా అడుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ ను కొడంగల్ ప్రజలు కడుపులో పెట్టుకుని చూసుకుంటే ఆయన ఇక్కడి అభివృద్ధిని విస్మరించారని రేవంత్ మండిపడ్డారు. బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఎమ్మెల్యే ఒక్కసారైనా కొడంగల్ అభివృద్ధి గురించి మాట్లాడారా.? అని ప్రశ్నించారు. తనకు పదవి లేకపోయినా ఇక్కడి ప్రజలు అండగా నిలబడ్డారని, ఇప్పుడు కూడా ఆ మద్దతు అలాగే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. కొడంగల్ ఆత్మ గౌరవం కోసం శాసనసభలో తాను పోరాడినట్లు గుర్తు చేశారు. 'చీలిపోతే కూలిపోతాం.. కూలిపోతే జీవితాలు నాశనం అవుతాయి.' అని అన్నారు.

ఈ ఎన్నికలు కొడంగల్ – కేసీఆర్ కు మధ్య జరుగుతున్నాయని, చరిత్రను తిరగరాస్తాయని పేర్కొన్నారు. సిమెంట్ ఫ్యాక్టరీ, జూనియర్ కాలేజీ ఇవ్వకుండా సీఎం కేసీఆర్ మోసం చేశారని విమర్శించారు.

# డబ్బువైపు ఉంటారా ధర్మంవైపు ఉంటారా

## బంపర్ మెజారిటీతో బండి సంజయ్ ను గెలిపించండి.

### కరీంనగర్ ప్రజలకు రాజాసింగ్ పిలుపు



కరీంనగర్,నవంబర్6 : ధర్మం కోసం, ప్రజల పక్షాన ఉంటూ నిరంతరం పోరాటం చేస్తున్న బండి సంజయ్ పక్షాన ఉంటారా? అవినీతి, అక్రమాలతో వేల కోట్లు సంపాదించి ఓటుకు రూ.20 వేలు పంచేందుకు సిద్ధమైన బీఆర్ఎస్ అభ్యర్థి పక్షాన ఉంటారా? తేల్చుకోవాలని గోషామహల్ బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ కోరారు. బండి సంజయ్ వ్యక్తి కాదని, ఓ శక్తి అని అభివర్ణించారు. బండి సంజయ్ నామినేషన్ సందర్భంగా సోమవారం ఎన్టీఆర్ చౌరస్తా నుండి వేలాది మంది యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సందర్భంగా రాజాసింగ్ ప్రసంగించారు. కరీంనగర్ లో పెద్దన్న బండి సంజయ్ నామినేషన్ కార్యక్రమానికి రావడం ఆనందంగా ఉందని. మీరు ఇక్కడి నుండే సంజయన్నను ఎంపీ చేసి పార్లమెంట్ కు పంపారు. ఇప్పుడు అసెంబ్లీకి పంపుతారని భావిస్తున్న. సీఎం కేసీఆర్ ను గద్దె దించేందుకు బండి సంజయ్ కంకణం కట్టుకుని 15 వందల కిలోమీటర్లు పాదయాత్ర చేసిండని కరీంనగర్ ఓటర్లకు దండం పెట్టి కోరుతున్నా... మీకు డబ్బు ముఖ్యమా? ధర్మం ముఖ్యమా? ఆలోచించండి. ధర్మంవైపు నిలబడ్డ బండి సంజయన్నను గెలిపించండి డబ్బుతో 5 ఏళ్లు బతకగలరా ఆలోచించండి అన్నారు.తెలంగాణ అసెంబ్లీకి బండి సంజయన్నను తీసుకుపోయి వచ్చేందుకు నేను సిద్ధంగా ఉన్నా..ఒవైసీ కరీంనగర్ లో ఎంఐఎం అభ్యర్థిని పోటీ చేయించగలవా అని అన్నారు. మైనారిటిలకు ట్రిపుల్ తలాఖ్ తెచ్చి ముస్లిం మహిళల గర్వపడేలా చేసింది బీజేపీ.ప్రతి ఒక్క కార్యకర్త బండి సంజయన్న కోసం పనిచేసి బంపర్ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# అవినీతిలో కూరుకుపోయిన బిఆర్ఎస్

## ఛార్జ్‌షీటు విడుదల చేసిన బిజెపి నేత జవదేకర్



హైదరాబాద్,నవంబర్6 : బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని బీజేపీ జాతీయ నేత ప్రకాశ్ జవదేకర్ ఆరోపించారు. బీఆర్ఎస్ లాంటి ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, కుటుంబ పాలనపై బీజేపీ ఛార్జ్‌షీటు విడుదల చేసింది. అనంతరం జవదేకర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టర్‌కు ప్రాజెక్ట్‌ను అమ్ముకుంది. రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వ పాలసీల వల్ల డ్రగ్స్, లిక్కర్ టెర్రరిజంకు చోటు దక్కింది. కట్టర్ ఇస్లామిక్ టెర్రరిజం మూలాలు తెలంగాణలో ఉన్నాయి. బంగ్లాదేశ్, బర్మా రోహింగ్యాలు మజ్లీస్ అండదండలతో పెరుగుతున్నారు. స్లీపర్ సెల్స్ లాగా వారు పెరుగుతున్నారు. పీఎఫ్ఐ తో లింకులు ఇక్కడ బయటపడ్డాయి. ఎన్ఐఏ ఇక్కడ కొందరిని అరెస్ట్ చేసిందని జవదేకర్ చెప్పుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంఐఎం ఒత్తిడితో పని చేస్తోంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడితో పోలీసులు పని చేస్తున్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో పోలీసుల స్థితి బాగుండేది. కానీ ఇప్పుడు పోలీసు వ్యవస్థను రాజకీయం చేసేశారు. ఏమైనా అంటే బదిలీలు చేస్తామని బెదిరిస్తున్నారని కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.

# అజారుద్దీన్‌కు ముందస్తు బెయిల్

## నామినేషన్‌కు తొలగిన అడ్డంకులు



హైదరాబాద్,నవంబర్6 : కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ హెచ్‌సీఏ అధ్యక్షుడు అజారుద్దీన్‌కు మల్కాజిగిరిలో కోర్టులో ఊరట లభించింది. హైదరాబాద్‌లోని ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో అజారుద్దీన్‌పై నమోదైన కేసులో కోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. దీంతో ఆయన నామినేషన్‌కు లైన్ క్లియర్ అయ్యింది. హెచ్‌సిఏ అధ్యక్షులుగా ఉన్న సమయంలో కోట్ల రూపాయలు నిధులు దోచుకున్నారని ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం మల్కాజ్‌గిరి కోర్టుని ఆశ్రయించారు. దీనిపై సోమవారం నాడు సుదీర్ఘ విచారణ జరిపిన కోర్టు ముందుస్తు బెయిల్ ఇచ్చింది. 41 సీఆర్పీసీ నోటీసులు ఇచ్చి అజారుద్దీన్‌ను విచారించాలని కోర్టు ఆదేశించింది. పోలీసుల విచారణకు సహకరించాలని అజారుద్దీన్‌ను కోర్టు ఆదేశించింది. ప్రస్తుతం జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అజారుద్దీన్ ఉన్నారు. వాస్తవానికి బెయిల్ రాకపోతే పరిస్థితి వేరేలా ఉండేదని నిపుణులు చెబుతున్నారు. ఉదయం నుంచి బెయిల్ వస్తుందా..? రాదా..? అని.. అటు అజారుద్దీన్ అభిమానులు, ఇటు కాంగ్రెస్ శ్రేణుల్లో టెన్షన్ నెలకొంది. చివరికి బెయిల్ రావడంతో నామినేషన్ వేయడానికి అజారుద్దీన్‌కు లైన్ క్లియర్ అయినట్లయ్యింది.టెండర్ల పేరుతో థర్డ్ పార్టీకి నిధులు కట్టబెట్టారని అజారుద్దీన్‌పై కేసు నమోదు అయింది. అజారుద్దీన్‌పై జస్టిస్ లావ్ నాగేశ్వర్‌రావు కమిటీ 4 కేసులు పెట్టింది. 2020 నుంచి 2023 వరకు కోట్ల రూపాయల నిధులు స్వాహా చేసారని ఫారెన్సిక్ నివేదిక తెలిపింది. ఆగస్ట్ 10వ తేదీన ఊఅం నిధులపై జస్టిస్ లావ్ నాగేశ్వర్‌రావు కమిటీ ఆడిట్ నిర్వహించింది. క్రికెట్ బాల్స్ కొనుగోలులో భారీ గొల్‌మాల్ చేసినట్లు గుర్తించింది. ఒక్కో బాల్‌ను 392 రూపాయలకు బదులు 1400 రూపాయలు వర్క్ ఆర్డర్ చేసినట్లు గుర్తించింది. క్రికెట్ బాల్స్ కొనుగోలు పేరుతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు 57 లక్షలు నష్టం జరిగినట్లు లావ్ నాగేశ్వర్‌రావు కమిటీ ఆడిట్‌లో తెలింది. బకెట్ చైర్స్ కొనుగోలులో కూడా ఊఅంకు 43 లక్షలు నష్టం వాటిల్లినట్లు కమిటీ రిపోర్టులో పేర్కొంది. ఫైర్ ఫైటింగ్ పరికరాల పేరుతో 1.50 కోట్లు నష్టం వచ్చింది. జిమ్ పరికరాల పేరుతో 1.53 కోట్లు నష్టం వాటిల్లింది. అజారుద్దీన్‌పై ఉప్పల్ పోలీసులు నాలుగు కేసులు నమోదు చేశారు. ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసినప్పటి నుంచి అజారుద్దీన్. అజ్ఞాతంలోకి వెళ్లాడు. ఉప్పల్ పోలీసులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని మల్కాజ్‌గిరి కోర్టులో అజారుద్దీన్ పిటిషన్ వేశారు.

# వారిద్దరూ జిత్తులమారి నక్కలు

## బీఆర్ఎస్ అభ్యర్థుల ఓటమికి వారే కారణం

### మంత్రి పువ్వాడ సంచలన వ్యాఖ్యలు

ఖమ్మం,నవంబర్6 : తెలంగాణ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఖమ్మంలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఓ వైపు పువ్వాడ.. మరోవైపు తుమ్మల మాటల తూటాలతో కత్తులు దూస్తున్నారు. బస్తీమే సవాల్ అంటూ రణక్షేత్రంలో తలపడతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన అనంతరం తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యలు.. ఆ తర్వాత మంత్రి పువ్వాడ అజయ్ కౌంటర్.. ఇలా రాజకీయాలు సెగలు పుట్టిస్తున్నాయి. తాజాగా.. కాంగ్రెస్ పార్టీ తనపై వేసిన చార్జ్‌షీట్ ఒక అబద్ధాల పుట్ట అంటూ మంత్రి పువ్వాడ అజయ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఏ ఒక్కటి నిజమని రుజువు చేసినా ముక్కు నేలకు రాస్తానని, ఆస్తి రాసిస్తానంటూ ఛాలెంజ్ చేశారు. తాము చేసిన అభివృద్ధిని వాళ్ల ఖాతాలో వేసుకుంటున్నారని, ఖమ్మం జిల్లాకు కాంగ్రెస్ పార్టీ చేసిందేమీ లేదని చెప్పుకొచ్చారు. తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. ఇద్దరూ జిత్తులమారి నక్కలని, గతంలో 9 మంది బీఆఎస్ అభ్యర్థుల ఓటమికి వారే కారణమని ఆరోపించారు. ఖమ్మంలో సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభ తర్వాత వాళ్లకు ఓటమి భయం పట్టుకుందంటూ పేర్కొన్నారు. ఖమ్మానికి, కేసీఆర్‌కీ ఉన్నది పేగుబంధమని.. ఖమ్మం ఎప్పుడూ బీఆర్ఎస్ వైపే ఉంటుందంటూ మంత్రి పువ్వాడ పేర్కొన్నారు. తెలంగాణ సమాజానికి కేసీఆరే శ్రీరామరక్ష అని.. ఖమ్మంలో సత్తాచాటుతామంటూ పేర్కొన్నారు. ఇదిలాఉంటే.. కేసీఆర్ వ్యాఖ్యల తరువాత మాజీ మంత్రి తుమ్మల సైతం ఫైర్ అయ్యారు. తుమ్మల ముళ్లు కావాలా%ొా% పువ్వాడ పువ్వులు కావాలా అంటూ కేసీఆర్ చేసిన కామెంట్‌కి మాజీ మంత్రి తుమ్మల మళ్లీ కౌంటరిచ్చారు. ఖమ్మం జిల్లాకు ఎవరెంత అభివృద్ధి చేశారో తేల్చుకుందాం రమ్మన్నారు. ఎవరి అవసరం ఎంత మేరకుందో ప్రజలే తేలుస్తారన్నారు. ఖమ్మంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్న తుమ్మల టీవీ9తో ప్రత్యేకంగా మాట్లాడారు. ఖమ్మంలో బీఆర్ఎస్ నుంచి పువ్వాడ అజయ్ కుమార్.. కాంగ్రెస్ నుంచి తుమ్మల నాగేశ్వరరావు పోటీ చేస్తున్నారు. 2014 ఎన్నికల తరువాత ఇద్దరూ మరోసారి ప్రత్యేక్ష పోరుకు సిద్ధమయ్యారు. 2014లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన పువ్వాడ అజయ్.. టీడీపీ నుంచి పోటీ చేసిన తుమ్మలపై గెలుపొందారు. ఆ తర్వాత మారిన పరిణామాలతో ఇద్దరూ బీఆర్ఎస్ ఓ చేరారు.. ఈ ఎన్నికల్లో తుమ్మలకు పాలేరు సీట్ ఇవ్వకపోవడంతో తుమ్మల కాంగ్రెస్ లో చేరారు. దీంతో ఖమ్మం అసెంబ్లీ పోరు రసవత్తరంగా మారింది.

# ఎంఐఎం ఒత్తిడితోనే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది

- ఎంఐఎం ఒత్తిడితోనే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది
- పోలీసు వ్యవస్థను రాజకీయం చేసేశారు
- ఉమ్మడి రాష్ట్రంలో పోలీసుల స్థితి బాగుండేది
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి
- కాంట్రాక్టుల్లో ప్రధాన జోక్యం కేసీఆర్ కుటుంబానిదే..!
- అవినీతికి ఉదాహరణగా తెలంగాణ ప్రభుత్వాన్ని చెప్పుకోవచ్చు
- అవినీతి లేకుండా తెలంగాణ ప్రభుత్వం నడవడం లేదు
- బీజేపీ ఛార్జ్ షీట్ కమిటీ చైర్మన్ మురళీధర్ రావు



హైదరాబాద్,నవంబర్6 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంఐఎం ఒత్తిడితో పని చేస్తోంది అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆరోపించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడితో పోలీసులు పని చేస్తున్నారు.. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో పోలీసుల స్థితి బాగుండేది.. కానీ ఇప్పుడు పోలీసు వ్యవస్థను రాజకీయం చేసేశారు.. ఏమైనా అంటే బదిలీలు చేస్తామని బెదిరిస్తున్నారు.. ఇలాంటి వారికి తగిన ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని ఆయన చెప్పుకొచ్చారు. ఇక, రాష్ట్ర ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది అని బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఇంఛార్జీ ప్రకాశ్ జవదేకర్ తెలిపారు. ఇలాంటి సర్కార్ దేశంలో లేదు.. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టర్ కు ప్రాజెక్టును అమ్ముకుంది.. రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి.. అడ్డుకునేందుకు ఆటంకవాదులు ఉన్నారు.. తెలంగాణ ప్రభుత్వ పాలసీల వల్ల డ్రగ్స్, లిక్కర్ టెర్రరిజంకు చోటు దక్కింది అని ఆయన పేర్కొన్నారు. కట్టర్ ఇస్లామిక్ టెర్రరిజం మూలాల తెలంగాణలో ఉన్నాయి.. బంగ్లాదేశ్, బర్మా రోహింగ్యాలు మజ్లీస్ అండదండలతో పెరుగుతున్నారు.. స్లీపర్ సెల్స్ లాగా వారు పెరుగుతున్నారు.. %ాళీ×% తో లింకులు ఇక్కడ బయట పద్దాయి.. ఎన్ఐఏ ఇక్కడ కొందరిని అరెస్ట్ చేసింది అని ప్రకాశ్ జవదేకర్ తెలిపారు. భారతదేశంలో అవినీతికి ఉదాహరణగా తెలంగాణ ప్రభుత్వాన్ని చెప్పుకోవచ్చు అని బీజేపీ ఛార్జ్ షీట్ కమిటీ చైర్మన్ మురళీధర్ రావు అన్నారు. అవినీతి లేకుండా తెలంగాణ ప్రభుత్వం నడవడం లేదు.. పిల్లర్లు కుంగిపోవడం ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి బయటపడింది.. ఎన్నికల ముందు భగవంతుడే అవినీతిని బయటపెట్టాడని అనిపిస్తుంది అని ఆయన తెలిపారు. రుణమాఫీ వడ్డీలకే సరిపడే పరిస్థితి.. పరిశోధన కేంద్రాలను ఏర్పాటు చేస్తానన్న కేసీఆర్ ఒక్క పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయలేదు.. దళిత ముఖ్యమంత్రి మొదలు దళిత బందు హామీ వరకు దగా చేశారు అని మురళీధర్ రావు చెప్పుకొచ్చారు. 2014, 2018మేనిఫెస్టో, ప్రజల మధ్య, అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను కేసీఆర్ విస్మరించారు అని మురళీధర్ రావు పేర్కొన్నారు. జిల్లాల్లో ఏర్పాటు చేస్తున్న మెడికల్ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు లేవు.. నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పనలో బీఆర్ఎస్ సర్కారు విఫలం అయ్యాయని ఆయన ఆరోపించారు. సింగరేణి వారసత్వ ఉద్యోగాలతో పాటు కారుణ్య నియామకాలు చేపడుతామని వాటిని విస్మరించారు.. సింగరేణిలో నిమ్స్ ను ఏర్పాటు చేస్తామని చేయలేదు.. వంద రోజుల్లో నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని ఆ ఊసే లేదు.. అనేక అంశాలను ఛార్జ్ షీట్ లో పొందుపరిచామని బీజేపీ ఛార్జ్ షీట్ కమిటీ చైర్మన్ మురళీధర్ రావు అన్నారు. దేవాలయ భూములు తెలంగాణలో కబ్జా అయినంత దేశంలో ఎక్కడా జరగలేదు అని బీజేపీ నేత మురళీధర్ రావు చెప్పుకొచ్చారు. ఫుడ్ ప్రాసెసింగ్ లో ఇప్పటి వరకు ఒక్క అడుగు ముందుకు వెయ్యలేదు.. తెలంగాణ అంటే లిక్కర్.. లిక్కర్ అంటే తెలంగాణ.. డ్రగ్స్ అంటే హైదరాబాద్.. హైదరాబాద్ అంటే డ్రగ్స్ అంటూ ఆరోపించారు. వీటన్నింటకీ కారణం బీఆర్ఎస్ సర్కారు.. ముఖ్యమంత్రి ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు అందుబాటులో లేరు.. వ్యాపారం, కాంట్రాక్టుల్లో ప్రధాన జోక్యం కేసీఆర్ కుటుంబానిదేనని ఆయన పేర్కొన్నారు.

# ధర్మరక్షణ కోసం చివరి వరకు పోరాటం

(మొదటిపేజీ తరువాయి)

ఏనాడూ నేను వదిలిపెట్టలేదు. కాషాయ జెండాను రెపరెపలాడించాను. ధర్మ రక్షణ కోసం పనిచేసిన. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో కేసీఆర్ నియంత పాలనకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా తిరిగిన. హిందూ ఓట్ బ్యాంకును ఏకం చేసిన. ఎన్నికల్లో బీజేపీకి విజయపరంపర కొనసాగించినం. చాలా పార్టీలు హిందూ సమాజాన్ని చులకన చేశాయి. నాలో కసి పెరిగింది. ధర్మంపై కక్ష కట్టిన వాళ్ల సంగతి చూడాలనుకున్న. 80 శాతం ప్రజలను ఓటు బ్యాంకుగా మార్చడమే లక్ష్యంగా పనిచేసిన. 150 రోజులు పాదయాత్ర చేసిన. రైతుల కోసం కాళ్లు చేతులు విరిగినా లెక్క చేయలే. టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ చేస్తే నిరుద్యోగుల కోసం పోరాడి జైలుకు పోయిన. 317 జీవో పేరుతో ఉద్యోగులను చెట్టుకొకరిని పుట్టకొకరిని చేస్తే వాళ్ల పక్షాన జైలుకు పోయిన. తెలంగాణలో ఏ వర్గానికి అన్యాయం చేసినా వాళ్ల పక్షాన పోరాడిన. నాపై 30కి పైగా కేసులు పెట్టినా లెక్క చేయలే.రజాకార్ల పాలన నుండి ప్రజలను రక్షించేందుకు నేను పోరాడుతుంటే నాపై మతతత్వ ముద్ర వేస్తున్నరు. పాతబస్తీలో సభ పెట్టి పాతబస్తీని అభివృద్ధి చేస్తామంటే... ముస్లిం మేధావుల్లో మార్పు వచ్చింది.. రబ్బర్ చెప్పులు... జీన్స్ ప్యాంట్ వేసిన యువకులే కరీంనగర్ చరిత్రను మార్చబోతున్నరు. ఎంపీగా గెలిపిస్తే ఏం చేశావని కొందరు నాపై దుష్ప్ చారం చేస్తున్నరు. మూడేళ్లలో 8 వేల కోట్లకుపైగా నిధులు తీసుకొచ్చిన. స్మార్ట్ సిటీ నిధులు కేంద్రానివే. రేషన్ బియ్యం సహా పల్లెల్లో, మున్సిపాలిటీలో జరిగే అభివృద్ధి నిధులన్నీ కేంద్రానివే.ఇయాళ సీఎం అంటున్నడు.. తెలంగాణ జెండా ఎన్నడైనా బీజేపీ పట్టిందా? అంటున్నడు... సిగ్గుండాలే... కేసీఆర్... నీ పార్టీ పుట్టకముందే తెలంగాణ తీర్మానం చేసినం. 1998లో కాకినాడ తీర్మానం గుర్తు చేసుకో. నీ పార్టీకి ఉన్న ఇద్దరు ఎంపీలతో తెలంగాణ వచ్చేదా? పార్లమెంట్ లో తెలంగాణబిల్లుపై చర్చ జరుగుతుంటే తాగి పండిన చరిత్ర నీది. ఆనాడు బిల్లు పెట్టించి రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత బీజేపీదే.కేసీఆర్ కొడుకుకు అహంకారం ఎక్కువయ్యేది. బీజేపీ కార్యకర్తలను సన్నాసులంటవా? మీ అయ్య లేకుంటే నీది బిచ్చపు బతుకయ్యేది. మీ కథ ముగిసింది. మీ సభలకు జనం వచ్చే పరిస్థితి కూడా లేదు. మేడిగడ్డపై కేంద్రం వాస్తవ నివేదిక ఇస్తే... తప్పుపడుతున్న కేసీఆర్ కొడుకుకు సిగ్గుండాలే. ఈ ఎన్నికలు కరీంనగర్ కే పరిమితం కావు... తెలంగాణ భవిష్యత్తును నిర్దేశించబోతున్నయ్. 50 లక్షల మంది నిరుద్యోగ యువత, ఉద్యోగ, ఉపాధ్యాయులు, లక్షలాది మంది రైతులు, విద్యార్థులు, మహిళలంతా మీ తీర్పు కోసం ఎదురు చూస్తున్నరు. వాళ్ల తరపున కొట్లాడే బండి సంజయ్ ని గెలిపించాలని కోరుతున్నరు. మీరిచ్చే తీర్పు కరీంనగర్ చరిత్రను తిరగరాయబోతోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సివిల్ సప్లయిస్ మంత్రిగా ఉన్నడు. ఒక్కటంటే ఒక్క కొత్త రేషన్ కార్డు ఇచ్చాడా? ఎంతమందికి ఇండ్లు ఇచ్చారో చెప్పాలి. ఎటు చూసినా అవినీతి, అక్రమాలే. చివరకు కేంద్రం నుండి నిధులు తీసుకొస్తే కమీషన్లతో నింపుకున్నడు. ఇక బుద్ది చెప్పే టైమొచ్చింది.ఇక్కడ పొరపాటున బీఆర్ఎస్ గెలిస్తే ఎంఐంకు మేయర్ పదవిచ్చేందుకు సిద్ధమైనారు. అదే జరిగితే పరిస్థితి ఎట్లుంటదో ఆలోచించండి అన్నారు. నామినేషన్‌కు ముందు తల్లి ఆశీర్వాదం తీసుకున్నారు.

# హాట్ టాపిక్‌గా కామారెడ్డి సీటు

(మొదటిపేజీ తరువాయి)

క్రమంలో మారిన సమీకరణల నేపథ్యంలో రేవంత్ ఇక్కడి నుంచి పోటీ చేయబోతు న్నారు. ఇక్కడ అపేన నామినేషన్ వేయబోతున్నారు. అదేరోజు కాంగ్రెస్ భారీ బహిరంగ సభ నిర్వహించ బోతున్నది. అలాగే కర్నాటక సిఎం సిద్దరామయ్య హాజరవుతున్నారు. ఇకపోతే కామారెడ్డి నుంచి ప్రజాశాంతి పార్టీ చీఫ్ కేఏ పాల్?కూడా పోటీకి సై అంటున్నారు. కామరెడ్డి మాస్టర్ ప్లాన్ బాధిత రైతులు కేసీఆర్ పై వంద నామినేషన్లు వేస్తామని ఇటీవల ప్రకటించారు. రాజకీయ పార్టీలే కాకుండా వివిధ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న వారు సైతం ఇక్కడి నుంచి బరిలో నిలుస్తామని ప్రకటించారు.ఈ క్రమంలో కామారెడ్డిని బిఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అలాగే ఉమ్మడి నిజామాబాద్ ఇప్పుడా పార్టీకి ప్రతిష్టాత్మక రణక్షేత్రంగా మారింది. దీంతో కెసిఆర్ ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో రెండుసార్లు పర్యటించారు. కెటిఆర్ కూడా పర్యటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి నుంచి బరిలో దిగిన సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలనే లక్ష్యంతో మంత్రి కేటీఆర్ చెమటోడుస్తున్నారు. ఈసారి కాంగ్రెస్ నుంచి గట్టి పోటీ ఉండడం, ఇక్కడ సీఎం ఓడిపోతే బీఆర్ఎస్ పరువు పోతుందనే భయంతో తన సొంత నియోజకవర్గం సిరిసిల్ల కన్నా కామారెడ్డిపైనే కేటీఆర్ ఎక్కువ ఫోకస్ పెడ్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే గంప గోవర్ధన్, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి లాంటి కీలక నేతలు ఉన్నప్పటికీ కామారెడ్డి బీఆర్ఎస్ పార్టీ వ్యవహారాలన్నింటినీ కేటీఆర్ తన చేతుల్లోకి తీసుకుని నడిపిస్తున్నారు. ఇప్పటికే ప్రతి 100 మంది ఓటర్లకు ఒక ఇన్‌చార్జిని నియమించిన ఆయన.. ప్రచార, బూత్, గ్రామ, మండల కమిటీలు సమన్వయంతో పనిచేసేలా నేతలకు దిశానిర్దేశం చేస్తున్నారు. అసంతృప్తులను పిలిపించుకొని మాట్లాడుతున్నారు. నియోజకవర్గంలోని ప్రముఖు లతో వరుసగా భేటీ అవుతున్నారు. కామారెడ్డి మాస్టర్ పఎ÷–లాన్ బాధిత రైతు కమిటీ ప్రతినిధులతోనూ ఇటీవల చర్చలు జరిపి మాస్టర్ ప్లాన్ రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. మండలాల వారీగా రివ్యూలు, ఆకస్మిక పర్యటనలు చేస్తున్నారు. తాను ఈసారి గజ్వేల్‌తో పాటు కామారెడ్డిలోనూ పోటీచేస్తానని ఆగస్టు 21న సీఎం కేసీఆర్‌ప్రకటించారు. అప్పటి నుంచి కామారెడ్డి వ్యవహారాలన్నింటినీ కేటీఆరే పర్యవేక్షిస్తున్నారు. అన్ని నియోజకవర్గాలకు పార్టీ ఇన్‌చార్జిలను ప్రకటించగా కామారెడ్డి బాధ్యతల్ని మంత్రి కేటీఆర్ తీసుకున్నారు. నియోజకవర్గంలో తరుచూ పర్యటిస్తూ స్థానిక నేతల్ని సమన్వయం చేసుకుంటూ గెలుపు కోసం వ్యూహాలు రచిస్తున్నారు. అక్టోబర్ 7న నియోజకవర్గ కేంద్రంలో పార్టీ శ్రేణులతో భారీ బహిరంగ సభ నిర్వహించారు. యుద్ధ నియోజకవర్గ స్థాయిలో సమన్వయ కమిటీ నియమాకాన్ని చేపట్టారు. అసంతృప్తులతో మీటింగ్ పెట్టి బుజ్జగించడంతో పాటు స్థానికంగా బీజేపీ, కాంగ్రెస్‌ల నుంచి చేరికలను పెంచేశారు. మండలాలు, టౌన్‌కు చెందిన ముఖ్య నేతలను హైదరాబాద్‌పిలిపించుకొని రివ్యూ చేశారు. గత ఎన్నికల్లో బూత్‌ల వారీగా వచ్చిన ఓట్ల వివరాలు తెప్పించుకొని ఇన్‌చార్జిలకు కొత్త టార్గెట్లు ఇచ్చారు. ఎక్కువ ఓట్లు సాధించడం ఎలాగో సూచనలు ఇచ్చారు.

# తెగించి కొట్లాడితేనే తెలంగాణ ఇచ్చారు

(మొదటిపేజీ తరువాయి)



అప్పుడు దిగొచ్చి ప్రకనట చేశారు. మళ్లీ బ్రహ్మాండంగా కొట్లాడితే చిట్టచివరి దశలో తెలంగాణ ఇచ్చారు. ఇందతా చరిత్ర ఆలోచించాలి అని కేసీఆర్ సూచించారు. ఆనాటి ఉమ్మడి పాలమూరు జిల్లా నాయకులు నీళ్ల గురించి కొట్లాడలేదు. రఘువీరారెడ్డి వస్తే అనంతపురం దాకా నీళ్లు తీసుకువెళ్లమని మంగళ హారతులు పట్టారు. వాళ్లచరిత్ర ఏందో మీకు తెలుసు. కృష్ణమోహన్ రెడ్డి ఏం చేసిండో.. ఆ చరిత్ర మీ ముందే ఉంది. గతంలో నెట్టెంపాడు కింద 20 వేల ఎకరాలు పారలేదు. ఇవాళ లక్ష 60 వేల ఎకరాలు పారుతుంది. రేలంపాడు రిజర్వాయర్ పెద్దగా చేసి నీళ్లు తీసుకుపోతే గద్వాల పచ్చబడ్డది. గట్టు మండలా నికి నీళ్లు కావాలని గట్టు ఎత్తిపోతల పథకం కూడా తెచ్చాం. పనులు జోరుగా జరుగుతున్నాయి. జిల్లా కేంద్రం చేసుకున్నాం. కలెక్టరేట్ కట్టుకున్నాం. అన్నిరకాలుగా గద్వాల అభివృద్ధి చెందింది. కృష్ణమోహన్ రెడ్డిని దీవించాలని కోరుతున్నాను. గద్వాలలో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ వచ్చింది. 300 పడకల ఆస్పత్రి నిర్మాణం జరుగుతోంది. సెంట్రల్ లైటింగ్ చేసుకున్నాం. కొత్త బస్టాండ్ చేసుకున్నాం. జూరాల వద్ద అద్భుతమైన గార్డెన్ చేసే కార్యక్రమాలు జరుగుతున్నాయి. పేదల సంక్షేమం చేశాం అని కేసీఆర్ తెలిపారు.ఈ నియోజకవర్గంలో వాల్మీకి బోయ సోదరులు ఉంటారు. ఆంధ్రాలో ఎస్టీలు, మన వద్ద బీసీలు, రెండు సార్లు అసెంబ్లీలో తీర్మానం చేసి పంపాం. మోదీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు. బహుషా యుద్ధం చేయాల్సి వస్తదేమో. వాల్మికి బోయల కొంపముంచింది.. ఏపీ మొదటి సీఎం నీలం సంజీవరెడ్డి. వాళ్లను ఆంధ్రాలో ఎస్టీలు పెట్టి, ఇక్కడ బీసీల కింద పెట్టింది. ఈ చరిత్ర కూడా తెలుసుకుని, ఆలోచించి ఓటేయాలని కేసీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. గద్వాలను గబ్బుపట్టించిన గబ్బునాయాళ్లు ఎవరు అంటూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రతిపక్షాలపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. సభలో సీఎం మాట్లాడుతూ.. 'ప్రపంచంలో ఉండే అష్టాదశ శక్తి పీఠాల్లో మన జోగులాంబ తల్లి దేవాలయం ఓ శక్తిపీఠం. అందుకే జిల్లాకు జోగులాంబ గద్వాల జిల్లా అని పేరుపెట్టుకున్నాం. జిల్లా పేరు అనుకున్నప్పుడుల్లా అమ్మవారిని స్మరించుకున్న ట్లు అవుతుందని ఆ పేరు పెట్టుకున్నాం. గద్వాల చరిత్ర చాలా గొప్పది. ఈ గద్వాల ఊరుపేరే బయటి ప్రపంచంలో మాట్లాడితే విద్వత్ గద్వాల అని మాట్లాడేది. ప్రసిద్ధిగాంచిన తిరుపతి వెంకటకవులను ఈ సంస్థానంలో సన్మానించిన ఘనత చరిత్ర ఉన్నది గద్వాల. ఇంత వరకు బాగేనే ఉంది. గద్వాలను గబ్బుపట్టించిన గబ్బుపట్టించిన గబ్బునాయాళ్లు ఎవరు? సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. నేను ఒక్కటే మనవి చేస్తున్నా. ఎలక్షన్లు వస్తయ్ పోతయ్. ఎట్ల 30 తారీఖున ఓట్లు పడుతయ్ ఎవరో ఒకరు గెలవాలి. ఇది జరిగేదే. మూడు పార్టీల నుంచి ముగ్గురు నిలబడుతరు. ఇంకా ఎవరైనా ఇండిపెండెంట్‌గా ఉంటరు కావొచ్చు. బీఆర్ఎస్ తరఫున మన కృష్ణమోహన్‌రెడ్డి ఉన్నడు. కాంగ్రెస్‌కు ఎవరో ఒకాయన ఉంటడు. బీజేపీకి ఎవరో ఒకరు వస్తరు. ఇక్కడ నిలబడ్డ అభ్యర్థుల గుణం, గణం చూడాలి.

# కాంగ్రెస్, సీపీఐ మధ్య కుదిరిన పొత్తు

(మొదటిపేజీ తరువాయి)

తీసుకున్నామని ఆయన తెలిపారు. అలాగే, సీపీ ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఓ ప్రతిపాదన తో వచ్చారు అని ఆయన తెలిపారు. స్వతహాగా రేవంత్ రెడ్డి నాకు మంచి మిత్రుడు అని ఆయన చెప్పారు. రాజకీయ అనివార్యత దృష్టితో కలిసి పని చేయాలని నిర్ణయం తీసుకున్నాం.. సీపీఐ గొంతు అసెంబ్లీలో వినిపించాలి అనేది మా ఉద్దేశం.. కాంగ్రెస్‌కిసానుకూల వాతావరణ ము ఉంది.. కర్ణాటకలో మాదిరిగా తెలంగాణలో కాంగ్రెస్ గెలవాలి అని ఆయన అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ మిత్రులుగా మారారు.. తెలంగాణలో ప్రజల ఫిర్యాదులు వినే పరిస్థితి లేదు.. ఆర్టీసీలో సంగం లేకుండా కేసీఆర్ చేశారు.. మోడీకి తక్కువేం కాదు కేసీఆర్.. నిర్బంధ ఎదుర్కోవడానికి ప్రజలు సిద్ధంగా లేరు.. సీపీఎంతో కూడా మైత్రి ఉండాలి అని చర్చ చేస్తున్నామని కూనంనేని సాంబశివరావు చెప్పుకొచ్చారు.ఇక,సీపీఐ నారాయణ మాట్లాడుతూనెలరోజుల క్రితం నిచ్చితార్థం జరిగింది.. ఇవాళ పెళ్లి జరిగింది అంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్ నుండి విముక్తి పొందాలి తెలంగాణ సమాజం.. సీట్లు ఎన్ని ఇచ్చారు అనేది కాదు.. మోడీ నుండి దేశం కాపాడాలి అని ఆయన కోరారు. అలాగే, చాడ వెంకట్ రెడ్డిమాట్లాడుతూ..తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్..మద్దతు ఇచ్చింది సీపీఐ.. మిత్రుత్వం కొనసాగుతుంది అని ఆయన పేర్కొన్నారు.

# కొనసాగుతున్న రాజీనామాల పర్వం

## టికెట్ రాకపోవడంతో పలువురు రాజీనామా

ఆదిలాబాద్,నవంబర్6 : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ లో రాజీనామాల పర్వం కొనసా గుతుంది. ఎమ్మెల్యే టికెట్ రాకపోవడంతో కాంగ్రెస్ పార్టీకి ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి సుజాత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ రెడ్డిలు రాజీనామా చేశారు. ఇక, మంచిర్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి మాజీ మంత్రి బోడ జనార్ధన్ సైతం గుడ్ బై చెప్పారు. పార్టీలు మారి వచ్చిన వారి కి టికెట్లు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. పైగా టికెట్లు అమ్ముకున్నారని ఆరోప ణలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామాలు చేసిన నేతలు అంటున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ కు రాజీనామా చేసిన డీసీసీ అధ్యక్షుడుసాజిద్ ఖాన్ తీవ్ర ఆరోపణలు చేశా రు. ఇక, పార్టీ కోసంముందు నుంచి మా కుటు ంబం పని చేసిందని సాజిద్ ఖాన్ కన్నీళ్లు పెట్టుకున్నారు. పార్టీని వీడాలంటే భాద గా ఉందన్నారు. ఇక, రేవంత్ రెడ్డి తన టీడీపీ నుంచి వచ్చిన వారితో పాటు ఆర్ఎస్ఎస్ నాయకులకు టికెట్లు ఇచ్చారు అని ఆరోపించారు. రేవంత్ రెడ్డి వారందరితో వేరే పార్టీ పెట్టుకుంటాడు.. పైసలకే టికెట్ ఇస్తాంఅంటే బాగుండు కదా.. కాంగ్రెస్ పార్టీకి మేమువ్యతిరేఖం కాదు అని ఆయన తెలిపారు. టికెట్ రాకున్నాఇండిపెండెంట్ గా బరిలో ఉండి గెలిచాక మళ్ళీ కాంగ్రెస్ లో చేరుతా మని సాజిద్ ఖాన్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి వ్యతిరేఖంగా అసమ్మతి నేతలను నుంచి సంజీవ రెడ్డినినిలపాలని నిర్ణయం తీసుకున్నా మన్నారు. కాంగ్రెస్ కి రాజీ నామా చేసిన మరో నేత పీసీసీ ప్రధాన కార్య దర్శి సుజాత మాట్లాడుతూ.. పార్టీ కోసం పని చేస్తే తడి బట్టలతో గొంతు కోశారు అని ఆమె మండిపడింది.

# ప్రపంచకప్పు ఎంతో దూరం లేదు !

ప్రపంచ కప్ కొట్టడానికి కొద్ది రూరంలో టీమిండియా ఉంది. ఈ దూకుడు ఇలాగే కొనసాగితే విజయం మనదే. కప్పూ మనదే అన్న రీతిలో ఆట సాగుతోంది. ఇకపోతే కోల్‌కతా ఈడెన్ గార్డెన్‌లో జరిగిన భారత్, సౌతాఫ్రికా మ్యాచ్‌లో ఎన్నో విశేషాలు ఉన్నాయి. ఎన్నో రికార్డులు ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో సెంచరీ చేసి కోహ్లి తన బర్త్‌డే గిఫ్ట్ ఇవ్వడంతో పాటు సచిన్ రికార్డును సమం చేశాడు. ఇప్పటి వరకు తమకు తిరుగలేదన్న విధంగా అత్యధిక పరుగులతో దూసుకుపోతున్న సౌతాఫ్రికా భారత్ ముందు చిత్తుగా ఓడింది. కేవలం 83 పరుగలకు కుప్పకూలింది. వరుస విజయాలతో భారత్ టాప్‌లో నిలిచింది. అన్నింటికి మించి సచిన్ తెందుల్కర్.. క్రికెట్ దేవుడిగా పేరు. దేశంలో ఆటకు ఆదరణ పెంచినా.. తన ఆటతో క్రికెట్‌కే వన్నె తెచ్చినా.. అతనికే చెల్లింది. వందల మ్యాచ్‌లు.. వేల పరుగులు.. లెక్కలేనన్ని రికార్డులు. ప్రపంచ క్రికెట్లో టీమ్‌ఇండియా ఎదుగుదలలో అతడి పాత్ర అమూల్యం. సచిన్ లాంటి ఆటగాడు మరొకరు వస్తారా అన్న ప్రశ్నకు అప్పట్లో సమాధానం.. అప్పటికే ఓ 20 ఏళ్ల కుర్రాడు జట్టులోకి వచ్చాడు. సచిన్‌తో ఆడాడు. అద్భుత ప్రదర్శనతో అదరగొట్టాడు. అలుపన్నది లేకుండా పరుగుల వేట సాగిస్తున్నాడు. రన్ మెషిన్‌ల‌ఆ పేరు తెచ్చుకున్నాడు. చరిత్ర తిరగరాస్తున్నాడు. అతనే.. విరాట్ కోహ్లి. పరుగుల ఆకలి తీరని కింగ్ కోహ్లి. ఇప్పుడు వన్డేల్లో అత్యధిక సెంచరీల రికార్డులో సచిన్ సరసన చేరాడు. తన పుట్టినరోజు నాడు అభిమాను లకు చిరస్మరణీయ కానుకనిచ్చాడు. సచిన్ తర్వాత ఎవరూ అంటూ ఎదురు చూసిన కోట్లాది మంది అభిమానుల నిరీక్షణకు ఫలితంగా కోహ్లి రూపంలో వీరుడొచ్చాడు. ఒక్కో మ్యాచ్‌తో మెరుగవుతూ.. రికార్డుల దుమ్ము దులుపుతూ.. భారత క్రికెట్‌పై తనదైన ముద్ర వేశాడు. ఇప్పుడు వన్డేల్లో అత్యధిక శతకాలు చేసిన ఆటగాడిగా సచిన్ సరసన చేరాడు. ఎక్కడైతే తొలి వన్డే శతకంతో తన చరిత్రకు నాంది పలికాడో ఇప్పుడు అక్కడే 49వ సెంచరీతో సగర్వంగా నిలబడ్డాడు. 2009లో శ్రీలంకపై ఈడెన్ గార్డెన్స్‌లోనే కోహ్లి తొలి వన్డే సెంచరీ అందుకున్నాడు. సుదీర్ఘ చరిత్ర కలిగిన వన్డే క్రికెట్లో ఇప్పటివరకూ కేవలం సచిన్, కోహ్లి మాత్రమే 35 శతకాలకు పైగా నమోదు చేశారంటే ఇది ఎంత గొప్ప ఘనతో అర్థం చేసుకోవచ్చు. సచిన్ సెంచరీలు చేసిన 49 మ్యాచ్‌లకు గాను భారత్ 33 గెలిచింది. కోహ్లి 40 శతకాలు టీమ్‌ఇండియా విజయాలు సాధించిన మ్యాచ్‌ల్లో వచ్చినవే. కోహ్లి 19 అజేయ సెంచరీలు నమోదు చేశాడు.

విదేశాల్లోనూ ఉత్తమ రికార్డు అతని సొంతం. స్వదేశంలో 23 శతకాలు చేసిన కోహ్లి విదేశాల్లో 26 సెంచరీలు ఖాతాలో వేసుకోవడం విశేషం. వన్డేల్లో సచిన్‌ను దాటి అత్యధిక సెంచరీలు చేసిన బ్యాటర్‌గా త్వరలోనే కోహ్లి నిలవబోతున్నాడు. కానీ అన్ని ఫార్మాట్లలో కలిపి సచిన్ సాధించిన 100 సెంచరీల రికార్డుకు కోహ్లి (79) ఇంకా దూరంలోనే ఉన్నాడు. ఆ రికార్డును చేరుకోవాలంటే కోహ్లి అసామాన్య ప్రదర్శనను కొనసాగించాల్సిందే. ఇకపోతే ప్రపంచకప్‌లో భారత్ అప్రతిహతంగా ముందుకు సాగుతోంది. వేరే జట్లపై పులుల్లా విరుచుకుపడ్డ వాళ్లు కూడా మనోళ్ల ముందుకొచ్చేసరికి పిల్లులైపోతున్నారు. ఇప్పటివరకు తనకు తిరుగులేదనుకుంటూ సాగిన సౌతాఫ్రికా భారత్ ముందు పిల్లిలా తలవంచక తప్పలేదు. ఈ టోర్నీలో భారత్ అన్ని టీమ్‌లను దునుమాడేసింది. మొత్తం 8 మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించింది. ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధిక స్కోరు.. మొత్తంగా టోర్నీలో నాలుగు 350 స్కోర్లు సాధించిన సఫారీ జట్టు.. ఆదివారం ఈడెన్ గార్డెన్స్‌లో చేసిన పరుగులు 83. అదే పిచ్ మీద భారత్ స్కోరు 326. బ్యాటింగ్ చాలా కష్టమైన పిచ్ అయినా సరే.. భారత బ్యాటర్ల పట్టుదలకు తలొంచుతోంది. కానీ మన బౌలర్లు బంతి అందుకోగానే వాళ్లకు సెల్యూట్ చేస్తోంది. ఈడెన్‌లోనూ అదే జరిగింది. పుట్టిన రోజు నాడు కోరుకున్నట్లే కోహ్లి సెంచరీ కొట్టిన వేళ.. మిగతా ఆటగాళ్లు సమష్టిగా సత్తా చాటడంతో భారత్ ఖాతాలో మరో భారీ విజయం! దాంతో పాటే పాయింట్ల పట్టికలో అగ్రస్థానమూ మనదే అయ్యింది. ఇప్పటికే సెమీస్ చేరిన రోహిత్‌సేన.. మరో సెమీస్ జట్టు దక్షిణాఫ్రికాను ఆదివారం ఏకంగా 243 పరుగుల తేడాతో మట్టికరిపించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానాన్ని ఖరారు చేసుకుంది. భారత్ మొదట బ్యాటింగ్ చేస్తే ప్రత్యర్థికి సవాలు విసిరే లక్ష్యాన్ని నిర్దేశించడం... అనంతరం బౌలర్లు చెలరేగిపోయి ప్రత్యర్థిని కుప్పకూల్చడం.. ఈ ప్రపంచకప్‌లో చాలా మ్యాచ్‌ల్లో ఇదే వరస! భీకరమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న దక్షిణాఫ్రికా అయినా భారత బౌలర్లకు ఎదురు నిలుస్తుందేమో అనుకుంటే.. పేలవంగా ఆడి ఛేదనలో చిత్తయిపోయింది. బ్యాటర్లలో పట్టుదల ఉంటే ఎలాంటి పిచ్ మీదైనా భారీ స్కోరు సాధించవచ్చని భారత్ రుజువు చేసింది. రోహిత్ మరోసారి పవర్‌ప్లేలో చెలరేగాడు. ఆ తర్వాత కోహ్లి ఇన్నింగ్స్‌కు ఇరుసులా మారి చివరిదాకా జట్టును నడిపించాడు. మధ్య ఓవర్లలో శ్రేయస్ అతడికి చక్కటి సహకారమందిస్తే.. చివర్లో సూర్యకుమార్, జడేజా ఇన్నింగ్స్‌కు మెరుపు ముగింపునిచ్చారు. ఈడెన్ పిచ్ ఇటీవల నెమ్మదించిన నేపథ్యంలో రోహిత్ ఆచితూచి ఆడతాడేమో అనుకుంటే.. అతను మాత్రం తనదైన శైలిలో చెలరేగి పోయాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన భారత్‌కు అతను మెరుపు ఆరంభాన్నిచ్చాడు. మొత్తంగా ఈ ప్రపం కప్‌లో ఇప్పటి వరకు భారత్ తిరుగులేని ఆధిపత్యాన్ని సాధించింది. ఈ దూకుడు ఇకముందు కూడా కొనసాగితే రోహిత్ శర్మ సారథ్యంలో ప్రపంప కప్ సాధించడం ఎంతో దూరం లేదనిపిస్తోంది.

# అంపశయ్యపై తెలంగాణ తెలుగుదేశం...
# కొన ఊపిరితో కొట్టుమిట్టడుతున్న వైనం

తెలుగుదేశం పార్టీ (టీడీపీ) తెలుగు నేలపైనే కాదు, భారతదేశ రాజకీయ చరిత్ర లోనే ప్రత్యేకత సంతరించు కుంది. దేశంలోని ఏ ప్రాంతీయ పార్టీకి లేని ఎన్నో ప్రత్యేకతలు తెలుగుదేశంకు సొంతం. నట సార్వభౌముని రాజకీయ రంగ ప్రవేశంతో, ఒకనాడు తెలుగు సీమను ఏకఛత్రాధి పత్యంగా ఏలిన తెలుగు దేశం పార్టీ, 41 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో అనూహ్య ఆటుపోట్లు ఎదుర్కొని, విభక్త ఆంధ్రావనిలో తెలంగాణలో నేడు కరుడుగట్టి కునికి పోవడానికి సిద్ధమైంది. 1978లో ఆంధ్ర ప్రదేశ్లో అధికారానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అంతర్గత కుమ్ములాటల వల్ల తరచూ ఐదు సంవత్సరాల కాలంలో నలుగురు ముఖ్య మంత్రులు మారారు. ముఖ్య మంత్రిని ఢిల్లీలో నిర్ణయించి, రాష్ట్రంలో శాసన సభ్యుల చేత నామకార్థం ఎన్నిక చేయించేవారు.

ఈ పరిస్థితి కారణంగా ప్రభుత్వం కాంగ్రెస్ అంటే వెగటు పుట్టే పరిస్థితి ఏర్పడింది. 1981లో ఊటీలో సర్దార్ పాపారాయుడు చిత్రం షూటింగు విరామ సమయంలో ఎన్టీఆర్ ను ఒక విలేఖరి, మీకు చేతిలో కీలుబొమ్మలనీ తీవ్ర పదజాలం తో విమర్శించారు. కాంగ్రెసు పార్టీ కారణంగా తెలుగువారి ఆత్మగౌరవం దెబ్బ తిన్నదని, దాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారని విమర్శిస్తూ, సదరు ఆత్మగౌర పరిరక్షణకే తాను రాజకీయాల లోకి వచ్చానని చెప్పారు. కాంగ్రెసు నిర్వాకానికి అప్పటికే విసుగు చెందిన, ప్రజలు ఆయన నినాదం పట్ల ఆకర్షితు లయ్యారు. 1983 జనవరి 7 న మధ్యాహ్నం ఎన్నికల ఫలితాల ను ప్రకటించారు. తెలుగుదేశం 199, కాంగ్రెసు 60, సిపిఐ 4, సిపిఎం 5, బిజెపి 3 సీట్లు గెలుచు కున్నాయి. 97 ఎళ్ళ సుదీర్ఘ చరిత్ర ఉన్న కాంగ్రెసు పార్టీ 9 నెలలు తెలుగుదేశం పార్టీ చేతుల్లో ఓడి పోయింది. జాతీయ స్థాయిలో లోక్ సభలో ప్రతిపక్షంగా ఉన్న మొదటి ప్రాంతీయ పార్టీగా టీడీపీ చరిత్రలో నిలిచింది. రామారావు మూడు మార్లు ముఖ్యమంత్రిగా 8 సంవత్సరాల పాటు పనిచేశారు. నాదెండ్ల భాస్కరరావు 1983 ఆగస్టులో దొడ్డి దారిన ఎన్టీఆర్ పదవిని ఇందిరాగాంధీ సాయంతో లాక్కున్నారు. ఆరోగ్య కారణలతో అమెరికా వెళ్లి తిరిగి

పరిణామాల నేపథ్యంలో చంద్రబాబు



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

నాయుడు అధికారాన్ని చేజిక్కించు కున్నారు. అప్పటి నుండి 2004వ సంవత్సరం వరకు



ఇంకో 6 నెలల్లో 60 సంవత్సరాలు నిండు తున్నాయి కదా, మరి మీ జీవితానికి సంబంధించి ఏదైనా నిర్ణయం తీసుకుంటున్నారా? అన్న ప్రశ్నలు జవాబుగా తెలుగు ప్రజలు నన్ను ఎంతగానో ఆదరించారు. వారికి నేనెంతో రుణపడి ఉన్నాను. కాబట్టి నా తరువాతి పుట్టిన రోజు నుంచి నా వంతుగా ప్రతీనెలలో 15రోజులు తెలుగు ప్రజల సేవకోసం కేటాయిస్తాను అని చెప్పారు. ఎన్టీఆర్ తన మనసులో మాట బహిర్గతం చేయకుండా తాను నటించ వలసిన సినిమాలు త్వర త్వరగా పూర్తి చేసారు. 1982 మార్చి 21 న హైదరాబాదు రావడం జరిగింది. 1982 మార్చి 29 నాటి మధ్యాహ్నం 2:30లకు కొత్త పార్టీ పెడుతున్నట్లు ప్రకటించారు. ఆ సమయం లోనే తన పార్టీ పేరు "తెలుగు దేశం"గా నిర్ణయించి, పార్టీ ప్రచారానికై తన పాత చెవ్రోలెటు వ్యానును బాగు చేయించి, దానిని ఒక కదిలే వేదికగా (చైతన్య రథం) తయారు చేయించారు. దానిపై నుండే ప్రచారం నిర్వహించారు. ఆ రథంపై రాజకీయాల్లో ఎన్నో రథాలకు ఈ చైతన్య రథమే స్ఫూర్తిగా నిలిచింది. ఎన్టీఆర్ ప్రజలను చైతన్య పరుస్తూ చైతన్య రథంపై ఆంధ్ర ప్రదేశ్ నలుమూలలకూ ప్రచార యాత్రను సాగించారు. చైతన్య రథమే ప్రచార వేదికగా, నివాసంగా మారి పోయింది. నిరంతరం ప్రయాణిస్తూ, ఉపన్యాసాలిస్తూ ప్రజల హృదయాలను దోచు కున్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవ పరిరక్షణ అనే ఒక ఉద్వేగ భరితమైన అంశాన్ని తీసుకుని ప్రజల మనోభావాలను తీవ్రంగా ప్రభావితం చేసారు. ఎన్టీఆర్ ప్రసంగాలు ఉద్వేగ భరితంగా, ఉద్రేక పూరితంగా ఉండి, ముఖ్య మంత్రులను తరచూ మార్చడం... అదీ ఢిల్లీ పెద్దల నిర్ణయం ప్రకారమే తప్ప, శాసన సభ్యుల మాటకు విలువ లేక పోవడం వంటి వాటిని లక్ష్యంగా చేసుకుని తన ప్రసంగాలను మలచు కున్నారు. కాంగ్రెసు నాయకులు అధిష్టానం వచ్చిన ఎన్టీఆర్ తీవ్ర ఆగ్రహంతో తన ఎమ్మెల్యేలతో ఢిల్లీలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఇందిరా గాంధీ చేసేది లేక తిరిగి ఎన్టీఆర్ ను ముఖ్యమంత్రి గా చూడక తప్పలేదు. ఎన్టీఆర్ 1984 లో మధ్యంతర ఎన్నికలకు వెళ్లి 200 పైగా అసెంబ్లీ సీట్లు సాధించి రెండవ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 1989లో జరిగిన ఎన్నికల్లో ఓడిపోయి తెలుగుదేశం పార్టీ అధికారం నుండి తప్పుకుంది. ఆ 1989 లోక్సభ ఎన్నికల్లో కేవలం రెండు స్థానాలకే టీడీపీ పరిమితం అయిపోయింది. ఎన్టీఆర్ సారథ్యంలో టీడీపీ మొదటి నుంచీ జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసింది. 1989లో నేషనల్ ఫ్రంట్ తరపున వీపీ సింగ్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో, 1996లో యునైటెడ్ ఫ్రంట్ తరపున దేవెగౌడ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో, తరువాత ఎన్డీఎలో కీలక పాత్ర పోషించింది. కాంగ్రెస్ కు వ్యతిరేకంగా ఉన్న ప్రాంతీయ పార్టీలను చిన్న చిన్న జాతీయ పార్టీలను ఒక తాటి పైకి తెచ్చి జాతీయ స్థాయిలో కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయంగా "నేషనల్ ఫ్రంట్" కూటమిని స్థాపించి కేంద్రంలో అధికారాన్ని కైవసం చేసుకుని వి.పి.సింగ్ ని ప్రధానిని చేశారు. ఎన్టీఆర్ "నేషనల్ ఫ్రంట్"కు ఛైర్మన్ గా వ్యవహరించారు. 1994లో తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారం లోకి వచ్చింది. రామారావు మూడవ సారి ఆంధ్రపదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు. లక్ష్మీ పార్వతి పాలనా వ్యవహారాలలో రాజ్యాంగేతర శక్తిగా కలుగ జేసుకుంటున్న ఆరోపణలతో 1995లో, అప్పటి రెవిన్యూ మంత్రి అయిన నారా చంద్రబాబు నాయుడు, రామారావు నుండి అధికారాన్ని చేజిక్కించుకున్నారు. అత్యధిక మంది ఎమ్మెల్యేలు చంద్రబాబుకు మద్దతు ప్రకటించడంతో, ఎన్టీఆర్ అధికారం కోల్పో వలసి వచ్చింది. 1995వ సంవత్స రంలో తెలుగుదేశం పార్టీలో సంభవించిన ముఖ్యమంత్రిగా కొనసాగి, అత్యధిక కాలం ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన రాజకీయ నాయకునిగా చరిత్ర సృష్టించారు చంద్రబాబు నాయుడు. 1996 జనవరి 18న ఎన్టీఆర్ అనారోగ్యంతో తిరిగిరాని లోకాలకు వెళ్లి పోయారు. రాష్ట్ర విభజన కూడా తెలుగు దేశాన్ని కోలుకొని దెబ్బ తీసింది.ఆంధ్రప్రదేశ్ లో ఒకసారి అధికారం చేపట్టినా, జగన్ ధాటికి తాళలేక అధికారానికి దూరంగా ఉంటున్నారు. ఉమ్మడి ఏపీలోని పార్టీని, కేవలం ఆంధ్రా పార్టీగా చూపించడంలో కేసీఆర్ సఫలం అయ్యారు. తెలుగుదేశం తమను తాము జాతీయ పార్టీగా చెప్పు కుంటుంది. కానీ 2018 ఎన్నికల తరువాత తెలంగాణలో టీడీపీ గుర్తింపు పొందిన పార్టీ హోదా కూడా కోల్పోయింది. తెలంగాణ రాష్ట్రంలో తెరాస అధినేత కేసీఆర్ నేతృత్వంను సమర్థిస్తూ, సత్తుపల్లి నుండి గెలుపొందిన సండ్ర వెంకట వీరయ్య, అశ్వరావు పేట నుండి తెదేపా నుండి విజయం సాధించిన ఎ. నాగేశ్వరరావు టిడిపిని వీడి, తెరాసలోకి వలస వెళ్ళారు. తెలుగుదేశం పార్టీ నుంచి గెలిచిన వారినందరినీ తెరాస అధినేత తమ వైపుకు లాక్కున్నారు. నాయకులే కాదు, టీడీపీ కార్యకర్తలు కూడా అదే స్థాయిలో టీఆర్ఎస్ వైపు వెళ్ళారు. చివరకు తెలంగాణ టిడిపి అధ్యక్షుడు ఎల్. రమణ రాజకీయ జన్మనిచ్చిన పార్టీ బంధాలు అనుబంధాలు తెంచుకుని తెరాస తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్సీ అయ్యారు. అలా ప్రస్తుతం చుక్కాని లేని నావలా తెలంగాణ టిడిపి కనీ వినీ ఎరుగని రీతిలో నామ మాత్రంగా మిగిలి ఉంది. కాసాని జ్ఞానేశ్వర్ టిడిపిని వీడి భారాస తీర్థం పుచ్చుకున్నారు. ప్రసుతం నాయకత్వంలో అత్యంత దయనీయ స్థితిలో కొట్టమిట్టాడుతు న్నది. ప్రస్తుత ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా లేమని ఆత్మ హత్యా సదృశ నిర్ణయ ప్రకటన చేసిన తెలంగాణ తెలుగు దేశం ఉనికి నామమాత్రంగా మిగిలి ఉంది.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

**'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...**

**-ఎడిటర్**

# మూగవేదన



"నిన్న రాత్రి నాకు ఒక కల వచ్చింది,చెప్పనా?" అన్నాడు పండు వాళ్ళ తమ్ముడు సోనుతో, "త్వరగా చెప్పు , నాకు కలలంటే చాలా ఇష్టం, నీకు తెలుసుగా "అన్నాడు సోను."అరే చెప్తా కాస్త అగు అంటూ, అమ్మను కూడా రానీ ఇద్దరికీ కలిపి చెప్తా " అన్నాడు అన్నయ్య. ఇంతలో అమ్మ కూడా వచ్చి కూర్చుంది చెప్పమంటూ."కలలో నాకు విపరీతమైన కడుపు నొప్పి వచ్చింది, మీరు డాక్టర్ దగ్గరకు తీసుకు వెళ్ళి చూపించారు. ఆయన వెంటనే స్కానింగు చేసి కడుపులో ఒక పెద్ద ప్లాస్టిక్ కవర్ ఉంది అని చెప్పారు. దాంతో మీరు ఎంతో కంగారు పడి,దాన్ని త్వరగా తీసివేయండి అని చెప్పారు. డాక్టర్ అందుకు ఆపరేషన్ చేయాలని ఎక్కువ మొత్తంలో డబ్బు అవసరం అవుతుందని చెప్పారు.దానికి మన దగ్గర అంత డబ్బు లేదని మీరు చాలా బాధపడ్డారు తెలుసా?"అంటూ చెబుతుంటే వెంటనే అమ్మ "నీ కలాంటివి ఎందుకు వస్తాయి రా, ఎప్పుడూ అపశకునమే, అయినా కూడా కడుపులోకి కవర్లు ఎలా వెళ్తాయి" అంది."అమ్మ మొన్న నేను నాన్న కూర్చుని ఉదయం పేపర్ చదివేటప్పుడు ఒక వార్త చూసాము. మనం రోజూ వాడే ప్లాస్టిక్ కవర్లు బయట చెత్త లో పడేయడం వల్ల పశువులు మేతలేక వాటిని తిని కడుపులో ప్రేగుల మధ్య ఇరుక్కుని ఆరోగ్యం భాగొక పోతే ఆపరేషన్ చేసి వాటిని బయటకు తీశారని చదివాము"అన్నాడు."అయ్యో, ఇదెలా రా ,అయినా అది కవర్లు తినడానికి మనం ఎలా భాద్యులవుతాము.మనం అవన్నీ అపలేము కదా!"అంది అమ్మ."ఓ ఎందుకు ఆపలేము తప్పకుండా ఆపొచ్చు" అన్నాడు పండు.అదెలా అంది అమ్మ. "మనం ఈ రోజు నుండి మన ఇంట్లో ప్లాస్టిక్ కవర్ల వాడకం ఆపేద్ధం. అప్పుడు అవి మనం బయట పడేయము, మూగజీవాలు వాటిని తినవు" అన్నాడు పండు."ఇంత మంచి పని మనం ఒక్కరమే చేస్తే ఎలా మన బంధువులందరికీ కూడా చెబుదాం"అంది అమ్మ.

**-సింగంపల్లి శేష సాయి కుమార్**
**రాజంపేట,అన్నమయ్య జిల్లా.**
**8639635907**

# కృష్ణ,తుగభద్రలు ఉన్నా నీటి గోస తప్పలదే

- **ఆదుకుంటామని..దత్తత తీసుకుంటామన్నా రాత మారలే**
- **సర్వనాశనం కావడానికి కాంగ్రెస్ కారణం**
- **కరివేన రిజర్వాయర్‌తో దేవరకద్రకు ప్రాణం**
- **దేవరకద్ర సభలో సిఎం కెసిఆర్ వెల్లడి**

మహబూబ్‌నగర్ ,నవంబర్6 : కృష్ణా, తుంగభద్ర నదులు ఒరుసుకుంటూ పారే ఈ పాలమూరు జిల్లాను సర్వనాశనం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్వజమెత్తారు.అద్భుతమైన జిల్లాను సమైక్య రాష్ట్రంలో ఘోరమైన గతి పట్టించారన్నారు. ఆనాడు ఉన్న సీఎంలు కూడా జిల్లాను దత్తత తీసుకున్నామని చెప్పి పునాది రాళ్లు వేశారు తప్ప.. కసికెడు నీళ్లు తెచ్చివ్వలేదు. పంటటలు ఎండిపోయి వలవల ఏడ్సి, బొంబాయి బతకపోయి చాలా వలసలు పోయి, చాలా బాధలు అనుభవించిన జిల్లా పాలమూరు. దేవరకద్ర నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. పాలమూరు జిల్లా ఒకప్పుడు పాలుగారిన జిల్లా. అలాంటి పాలమూరు జిల్లాను ఏ పార్టీ పట్టించుకున్నది..? మన గోస ఎవడైనా చూసిండా..? అన్నది ఆలోచించాలని కేసీఆర్ సూచించారు.కృష్ణా, తుంగభద్ర నదులు ఒరుసుకుంటూ పారే జిల్లాలో గంజి కేంద్రాలు పెట్టించే గతి పట్టించింది ఏ పార్టీనో ఆలోచించాలి. మహబూబ్‌నగర్ జిల్లా 50 ఏండ్ల పాటు చాలా కరువు అనుభవించింది. దానికి కారణం కాంగ్రెస్ పార్టీ. ఉన్న తెలంగాణను ఊడగొట్టి ఆంధప్రదేశ్‌లో కలిసి మన ప్రాజెక్టులను సమైక్య పాలకులు రద్దు చేశారు. ఒకటే ఒక్క ప్రాజెక్టు అడగలేదు నాటి కాంగ్రెస్ నాయకులు. బచవాత్ ట్రిబ్యునల్ 1974లో నది నీళ్ల పంపకం చేస్తే ఏ మంత్రి, ఎమ్మెల్యే అడగలేదు. పాలమూరుకు నీళ్లు ఎన్ని కేటాయిస్తున్నారని ప్రశ్నించలేదు. ఇది రికార్డులో ఉంది.. రాజకీయం కోసం చెప్పట్లేదు. ఈ ప్రాంతం ఏపీలో కలకవపోతే చాలా బాగుపడుతుంటే.. నష్టపోయింది.. చారెడు నీళ్లు కావాలని అడిగేతోడు లేడు. మాకు వికారం అనిపిస్తుంది అని చెప్పి బచావత్ ట్రిబ్యునలే.. 17 టీఎంసీల సామర్థ్యం గల జూరాల ప్రాజెక్టు మంజూరు చేశారు. దాన్ని కట్టలేదు. మన తెలంగాణ బిడ్డ అంజయ్య ముఖ్యమంత్రి అయ్యాకు శంకుస్థాపన చేస్తే ఆ ప్రాజెక్టు ముందరపడ్డది. అయినా నీళ్లు రాలేదు. కర్ణాటకకు చెల్లించాల్సిన డబ్బు చెల్లించకుండా దుర్మార్గం చేసి, 2001లో గులాబీ జెండా ఎగిరేదాకా కర్ణాటకు నష్టపరిహారం చెల్లించలేదు.. ఇక్కడ రైతాంగానికి నీళ్లు ఇవ్వలేదు. ఇది చరిత్ర నేను చెప్పేది సత్యం అని కేసీఆర్ పేర్కొన్నారు. ఇంత అన్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్. పాలమూరును సర్వనాశనం చేసిన పార్టీ కాంగ్రెస్సే. మీ పెద్దలను అడిగినా ఇదే విషయం చెబుతారు. నేను చెప్పింది నిజమైతే ఆల వెంకటేశ్వర్ రెడ్డిని 50 వేల మెజార్టీతో గెలిపించాలి. నిజం కాకపోతే మమ్మల్ని ఓడించండి. 2004లో పొత్తు పెట్టుకుని మళ్లీ మోసం చేసింది. వైఎస్ మాటలు విని మన పార్టీని మోసం చేసింది కాంగ్రెస్. ఎమ్మెల్యేలను కొనే ప్రయత్నం చేశారు. కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అని మొండిపట్టుదలతో పోతే, 14 ఏండ్ల పోరాటం తర్వాత చివరకు దీక్ష పడితే దిగివచ్చి తెలంగాణ ప్రకటన చేశారు. మళ్లీ వెనక్కి వెళ్లారు. వందల మంది పిల్లల ప్రాణాలను బలిగొన్న తర్వాత, ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడితే తప్పనిసరిస్థితుల్లో గతిలేక తెలంగాణను ఇచ్చింది కాంగ్రెస్ అని కేసీఆర్ తెలిపారు.కరివెన రిజర్వాయర్ పనులు పూర్తి కావొచ్చాయని.. అందుబాటులోకి వస్తే దేవరకద్ర నియోజకవర్గంలో మొత్తం 1.50లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని సీఎం కేసీఆర్ అన్నారు. దేవరకద్రలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర బీఆర్ఎస్ అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ వచ్చిన తర్వాత ఏం జరిగిందో మీ కండ్ల ముందే ఉన్నది. పెండింగ్ ప్రాజెక్టులన్నింటి మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అందరూ కలిసి నెట్టంపాడు, బీమా, కల్వకుర్తి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసుకొని నీళ్లు తెచ్చుకున్నాం. మీదగ్గర కూడా కోయిల్‌సాగర్ లిఫ్ట్ మొదలుపెట్టినా పెండింగ్‌లో ఉండే. వెంకటేశ్వర్‌రెడ్డి పట్టుపట్టి పనులు పూర్తి చేయించి నీళ్లు వచ్చేలా ప్రయత్నం చేశారు. నిన్నగాక మీ కండ్ల ముందనే పాలమూరులో స్విచ్ఛాన్ ఆన్ చేశాను. పాలమూరు-రంగారెడ్డి పథకం అడ్డంకులన్నీ తొలగిపోతున్నాయి. త్వరలోనే నీళ్లన్నీ రాబోతున్నాయి' అని తెలిపారు. మీ నియోజకవర్గంలోనే కరివెన రిజర్వాయర్. ఈ రిజర్వాయర్ ఎక్కడ పెట్టాలని నేను వెంకటేశ్వర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి కలిసి చెట్లు, గుట్లన్నీ స్వయంగా తిరిగాం. తక్కువ నష్టంతో ఎక్కువ నీళ్లు రావాలి.. గుట్టల వద్ద రిజర్వాయర్ ఉండాలని స్వయంగా పరిశీలన చేశాను. ఆ తర్వాత కరివెన రిజర్వాయర్‌ను కట్టుకున్నాం. రిజర్వాయర్ పనులు త్వరలోనే పూర్తి కాబోతున్నాయి. కొద్ది నెలల్లోనే నీళ్ల రాబోతున్నయ్. ఒకసారి కంప్లీట్ అయితే దేవరకద్ర నియోజకవర్గంలో 60వే-70వేలకు నీరందుతుంది. వెంకటేశ్వర్‌రెడ్డి సాధించిన 99వేలు కాకుండా.. మరో 60వేలు దాటితే 1.50లక్షల ఎకరాలకు దేవరకద్ర నియోజకవర్గానికి నీళ్లు అందుతయ్. ఈ రకంగా పని జరిగింది. మీ కండ్ల ముందున్నది. విషయాలన్నీ మీకు తెలుసు. మనం కొత్త మేనిఫెస్టోను విడుదల చేశాం. పెన్షన్, రైతుబంధు ఎంత పెంచుతాం.. సన్నబియ్యం ఎలా ఇస్తామనేది మీ కండ్ల ముందున్నది. వెంకటేశ్వర్‌రెడ్డి గట్టి మనిషి. ఆయన ఎప్పుడూ వ్యక్తిగత పనులు అడుగలేదు. ఎప్పుడు అడిగినా చెక్‌డ్యామ్‌లు, కాలువలు, డబుల్ బెడ్రూం, గృహలక్ష్మి ఇండ్ల గురించి అడిగారు తప్పా.. మరేం అడుగలేదు. ఆయన కోరిన కోర్కెలను గవర్నమెంట్ మళ్లీ వచ్చాక నెరవేర్చే బాధ్యత నాది' అని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.చెక్ డ్యాం వెంకటేశ్వర్ రెడ్డి అని పేరు పెట్టాలి. పట్టుబడ్డి 30 చెక్ డ్యాంలు మంజూరు చేయించి లక్ష ఎకరాల్లో వరి పంట పండించాడు. మంచి నాయకుడు. ఐదు గంటలు వేచి ఉన్నారంటనే ఆయన విజయం ఖాయమైందని మనవి చేస్తున్నాను. ఇందులో ఎలాంటి అనుమానం లేదు. హెలీకాప్టర్ చెడిపోవడం మూలానా లేట్ అయింది. ప్రజాస్వామ్యంలో మన ఆశించిన పరిణితి రావడంలేదు. ఆదేశాలు గొప్పగా దూసుకుపోతున్నాయి. ఎలక్షన్లు వస్తుంటాయి పోతాంటయ్. ఎన్నికలు రాగానే పార్టీ తరపులన వ్యక్తులు నిలబడుగారు. తప్పకుండా అభ్యర్థి మంచిచెడు చూడాలి. గుణగణాలు పరిశీలించాలి. అంతకంటే ముంఖ్యంగా పార్టీ నడవడిక, విధానం, ప్రజల గురించి ఆలోచన సరళి ఏంది..? అధికారం అప్పజెప్తే ఏ పంపిరపాలన చేస్తరో అనే చరిత్రను చూడాలి. ప్రజల దగ్గర ఉండే ఒక వజ్రాయుధం ఓటు. ఐదేండ్ల భవిష్యత్‌ను నిర్ణయిస్తుంది.

prajamantalau daily pages (07-11)_times of varha main (13-2).qxd 11/7/2023 1:09 AM Page 4



## తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం



**జనగామ నవంబర్ 06 (ప్రజామంటలు):** జనగామ జిల్లా తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జనగామ పట్టణంలో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా భువనగిరి పార్లమెంట్ అధికార ప్రతినిధి సీసా శ్రీధర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ తెలుగుదేశం పార్టీ రానున్న శాసన సభ ఎన్నికల్లో నిలబడడం లేదని అధిష్టానం నిర్ణయం తీసుకుందని తెలిపారు. అదేవిధంగా జనగామ జిల్లాలో కొంతమంది తెలుగుదేశం దేశం పార్టి నాయకులు తెలుగుదేశం పార్టీ వివిధ పార్టీలకు మద్దతు తెలిపిందని అబద్ధాలు, అసత్య ప్రచారాలు మానుకోవాలని హితువు పలికారు. ఇంకా రాష్ట్ర నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, ఏ పార్టీకి మద్దతు ఇవ్వలేదని తెలిపారు. అధిష్టానం ఏ పార్టీకి మద్దతు ఇచ్చిన మాకు సబబేనని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు చీకట్ల నవీన్ గౌడ్, బైరుబాబు, ఎండీ చోటే మియా, ఎండీ ఇక్బాల్, ఎండీ సిరాజ్, బూడిద సత్యనారాయణ, మామిడి యాదగిరి, సబ్బాని పాండు, కానుగంటి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంకు విరాళం అందజేసిన దాతలు

### మహారాజ పోషకులుగా నిలిచిన "చిలుక' వారి కుటుంబం





**కొడిమ్యాల నవంబర్ 06 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలో పునః నిర్మాణం జరుగుతున్న శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయమునకు వ్యాపారరీత్యా భీమండి (బొంబాయి) లో స్థిరపడిన గ్రామానికి చెందిన చిలుక నారాయణ-లక్ష్మిల కుమారుడు శ్రీనివాస్-అర్చన దంపతుల సంతానం ఆదిత్య, వరుణ్ ల కుటుంబం ఆలయం నిర్మాణానికి ఇంతకుముందే 25,116/- అందజేశారు. ఈ రోజు 75,000/- రూపాయలు అందించి ఆలయానికి మొత్తం 1,00,116 రూపాయలు అందించి మహారాజ పోషకులుగా నిలిచారు. దాతల కుటుంబానికి అర్చకులు నాగరాజు రమేష్ స్వామి వారి మంగళా శాసనములు అందజేయడం జరిగింది. ఇట్టి కుటుంబానికి ఆలయ నిర్మాణ కమిటీ, భక్తులు, గ్రామస్తుల తరఫున, తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేయడం జరిగింది.

## పారాచూట్ లీడర్ కాదు పొన్నం

# ప్రజాక్షేత్రంలో 'దమ్మున్న లీడర్'

### ప్రాజెక్టులు, అభివృద్ధి పనులపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్

### ఎమ్మెల్యే సతీష్ పై వ్యక్తిగత దూషణలు పొన్నం చేయలేదు

### కాంగ్రెస్ యువజన నాయకులు కొలుగూరి రాజు



**భీమదేవరపల్లి, నవంబర్ 06 (ప్రజామంటలు):** మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ పారాచూట్ లీడర్ కాదని, ప్రజాబలంతో దమ్మున్న లీడర్ అని యువజన కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు అన్నారు. ఆదివారం ములుకనూరులో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పొన్నం పారాచూట్ లీడర్ అయినప్పుడు కరీంనగర్, గజ్వేల్, కామారెడ్డిలలో పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్ పారాచూట్ లీడర్ కాదా అని ప్రశ్నించారు. భారత రాష్ట్ర సమితి స్థానిక నాయకులు, శ్రేణులు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ పై చేసిన విమర్శలను తిప్పి కొట్టారు.

#### పొన్నం వాఖ్యలను వక్రీకరించారు:

పొన్నం ప్రభాకర్ కొత్తకొండ, రసూల్ పల్లి, మల్లారం గ్రామాలలో ప్రచారంలో భాగంగా సామెతలాగా మాట్లాడిన మాటలను వక్రీకరించడం సరికాదన్నారు. సీమాంధ్రవాసులు కూడా మాట్లాడని మాటలు స్థానిక బిఆర్ఎస్ నాయకులు మాట్లాడడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు.

#### అభివృద్ధి పనులపై బహిరంగ చర్చకు సిద్ధం:

మండలంలో మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులు, తెలంగాణ వచ్చాక బిఆర్ఎస్ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఇప్పుడు మీరు పూర్తి చేసిన ప్రాజెక్టులన్ని నాటి వైయస్ రాజశేఖర్ రెడ్డి కాలంనాటివేనని అన్నారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామని అన్నారు. బిజెపి తెలంగాణను ఎందుకు ఇవ్వలేదు. ఒక ఓటు రెండు రాష్ట్రాల పేరుతో నినాదం చేసిన బిజెపి ఎందుకు తెలంగాణ రాష్ట్రాన్ని ఎందుకు ఇవ్వలేకపోయిందని ప్రశ్నించారు. ఆ మహిళా నాయకురాలికి పొన్నంను విమర్శించే స్థాయి కాదు. అనంతరం కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు చిదురాల స్వరూప ఓ మహిళా బిఆర్ఎస్ నాయకురాలు పొన్నంపై చేసిన వ్యాఖ్యలను తిప్పికొట్టారు. బిఆర్ఎస్ నాయకురాలుకు పొన్నంను విమర్శించే స్థాయి లేదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన నాయకుడిని కించపరచడం భావ్యం కాదని హెచ్చరించారు.

#### ఉద్యమ పార్టీ బిఆర్ఎస్ లో ఉద్యమకారులు ఎక్కడున్నారు?

ప్రస్తుతం ఉన్న బిఆర్ఎస్ పార్టీలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ నాయకులు ఎక్కడున్నారని ప్రశ్నించారు. ప్రెస్ మీట్ లో మాజీ ఎంపీపీ కోడూరి సరోజన, సీనియర్ నాయకులు చిట్టంపల్లి ఐలయ్య, బొజ్జపురి అశోక్ ముఖర్జీ, చంద్రశేఖర్ గుప్తా, ఊసకోయిల ప్రకాష్, ఆదరి రవి, మాడుగుల గోపి, చిదురాల సురేష్, మాడుగుల సంపత్, గజ్జల సురేష్, మీస మహేష్, తాళ్లపల్లి పవన్, పొన్నాల మురళి, నేతుల చంద్రమోహన్, డబ్బా శంకర్, షడ్రిక్, శ్రీరామోజీ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీకే మా ఓటు

### దండై కదులుతున్న బిసి కులాలు



**భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 06 (ప్రజామంటలు):** "చీమల దండులు కదిలినై, పాముకు చెమటలు పట్టినయ్.. మేకల మందలు ఉరికినై తోడేళ్ళు తోక ఉడిచినయ్" అన్న తీరుగా బిజెపికి బడుగు జనులు మద్దత్తు తెలుపుతున్నారు. దేశ ప్రధాని మోదీ తెలంగాణలో అధికారంలోకి వస్తే బీసీనే సీఎం అని ప్రకటించిన నాటి నుండి బిజెపికి బిసిల మద్దత్తు రోజురోజు కు పెరుగుతోంది. భూపాలపల్లి నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిని కీర్తిరెడ్డి కి నియోజకవర్గం లోని బీసి సామాజిక వర్గాలు బాసటగా నిలుస్తున్నాయి. బిసి సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇస్తున్న బిజెపికే మా ఓటు అని పెద్ద ఎత్తున బిజెపిని స్వాగతిస్తున్నారు. పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్ ఆధ్వర్యంలో ఈరోజు సుభాష్ కాలనీలో కీర్తి రెడ్డి విజయం కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దొంగల రాజేందర్ ఓబిసి మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే బిజెపి సామాజిక వర్గా నికి చెందిన వారిని ముఖ్యమంత్రిని చేస్తానని ప్రకటించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు . ఓపు హైదరాబాదులో జరిగే బీసీ గర్జన సభకు బీసీలందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తాంద్ర హరీష్, సిల్వర్ కార్తిక్, కొనుగంటి నాగరాజ్, చోటల అర్జున్, ఆకునూరి సారయ్య, వైనాల నారాయణ, అమ్ముల సంతోష్, పాసిగంటి రాజేందర్, అన్న రాజు, అనిల్, సారయ్య లతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## జెఎస్ఎం స్కూల్స్ అధినేత రమేష్ రావును ట్రస్మా నుండి బహిష్కరించాలి

### హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కాయిత నారాయణరెడ్డి, కాశిరెడ్డి ఆదిరెడ్డి డిమాండ్



**భీమదేవరపల్లి నవంబర్ 06 (ప్రజామంటలు):** వరంగల్, హనుమకొండ నగరాలలో జెఎస్ఎమ్ విద్యాసంస్థల అధినేత ఎన్. రమేష్ రావును ట్రస్మా నుండి బహిష్కరించాలని హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కాయిత నారాయణరెడ్డి కాశిరెడ్డి ఆదిరెడ్డి లో డిమాండ్ చేశారు. గత నెల 31 న, హైదరాబాద్ లో జరిగిన ట్రస్మా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నూతన రాష్ట్ర సభ్యుల ఎంపిక సంబంధించి ఎలక్షన్ లిస్ట్ ఇస్తున్న తరుణంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావుపై అనుచిత ప్రవర్తనకు, సమావేశంలో ఉన్న సభ్యులతో పాటు రాష్ట్ర ట్రస్మాలోని సభ్యులను తీవ్రంగా కలచివేసింది. దీనిపై రాష్ట్ర శాఖ ఆయనకు నోటీసు జారీ చేసి క్షమాపణ చెప్పాలని ఆదేశించినప్పటికీ, ఆయన స్పందించలేదు. వెంటనే ఆయనను ట్రస్మా నుండి సస్పెండ్ చేసి, ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ డిమాండ్ చేస్తున్నట్లు హుస్నాబాద్ నియోజకవర్గ ట్రస్మా సభ్యులు తెలిపారు. గత 21 సం.లుగా ట్రస్మాకు ఎనలేని సేవలు అందిస్తున్న యాదగిరి శేఖర్ రావును 'బోసిడీకే' అని, మరెన్నో పరుష పదజాలంతో దూషించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరెవరు ఇటువంటి అవమానకర రీతిలో ప్రవర్తించకుండా ఉండే విధంగా రాష్ట్ర శాఖ చూడాలని కోరుతూ, వెంటనే ఎన్ రమేష్ రావు సభ్యత్వాన్ని రద్దు చేసి ఆయన సస్పెండ్ చేయాలని కోరుతున్నామన్నారు. ఒక ప్రాథమిక సభ్యుడి నుండి రాష్ట్ర బాధ్యుడి వరకు ఎల్లవేళలా అందరికి అందుబాటులో ఉంటూ, అధికారులకు, అనధికారులకు ట్రస్మా సమస్యలను వివరిస్తూ ట్రస్మాయే తన ఊపిరిగా జీవిస్తున్న శేఖర్ రావుపై మాటల దాడిని హత్యాయత్నంగా మేము పరిగణిస్తున్నందున వెంటనే తదుపరి చర్యలు తీసుకొని సభ్యుల మనోభావాలు కాపాడాలని కోరుతున్నాము.

## డా. సంజయ్ కుమార్‌కు మద్దతుగా విస్తృతంగా ఇంటింటా ప్రచారం

### చేస్తున్న జెడ్పీచైర్ పర్సన్ దావ వసంత, ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి రాధిక



**రాయికల్ నవంబర్ 06 (ప్రజామంటలు):** జగిత్యాల నియోజకవర్గ రాయికల్ మండల అల్లిపూర్ గ్రామంలో జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కుమార్ మద్దతుగా ఇంటింటా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, ఎమ్మెల్యే సతీమణి రాధిక. వారి వెంట ఎంపీపీ సంధ్యారాణి, ఏఎంసి వైస్ చైర్మన్ మల్లేష్, పాక్స్ ఛైర్మెన్ రాజలింగం, ఎంపీటీసీ మోర విజయలక్ష్మి వెంకటేష్, మండల కో ఆప్షన్ సభ్యులు ముఖీద్, రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ సత్యం, గ్రామ శాఖ అధ్యక్షుడు రత్నాకర్ రావు, బి.ఆర్.ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మహేష్, ఏఎంసి డైరెక్టర్ సాయిరెడ్డి, మండల యూత్ నాయకులు జగదీష్, అల్లీపూర్ గ్రామ యూత్ అధ్యక్షుడు ప్రశాంత్, నాయకులు రాము, సాయికుమార్, శ్రావణ్, చింటు, నరేష్, బోధనపు మహేష్, రాము, నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడిలో ముల్కనూర్ చిన్నారి అద్భుత ప్రదర్శన



**భీమదేవరపల్లి నవంబర్ 06 (ప్రజామంటలు):** నెల నెల వెన్నెల రాధా మాధవ కల్చర్ అసోసియేషన్ గుంటూరులో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మయూరి నాట్య కళాక్షేత్రం గురువు కుండే అరుణ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ముల్కనూర్ గ్రామానికి చెందిన 'రామారపు ధనశ్రీ' కూచిపూడి నాట్య ప్రదర్శన పలువురిని అలరించింది. ఇటీవల రాష్ట్రస్థాయిలో రవీంద్ర భారతిలో, త్యాగరాయ గాన సభలో, నటరాజ నీరాజనంలో కూచిపూడిలో తన ప్రతిభతో పలువురుని ఆకట్టుకుంది. ధనశ్రీ కూచిపూడి, భరతనాట్యాల లో తన నృత్య కౌశల్యాన్ని ప్రదర్శిస్తూ ముల్కనూర్ కీర్తిని నలుదిశలా చాటుతూ చిన్నారులకు స్ఫూర్తి గా నిలుస్తుంది. నాట్య రంగంలో తనకున్న ప్రతిభకు మెరుగులు దిద్దుకుంటున్న ధనశ్రీ ని పలువురు కొనియాడారు.

## భగవద్గీత గ్రంథ పఠనమే మోక్షానికి మార్గం



**భీమదేవరపల్లి నవంబర్ 06 (ప్రజామంటలు):** మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలో భగవద్గీత ప్రచారంలో భాగంగా ప్రజలకు త్రైత సిద్ధాంత భగవద్గీత గురించి వివరించారు. ప్రచార ముఖ్య ఉద్దేశ్యం దేవుడే మనిషిగా అవతరించి, మనిషిగా జన్మిస్తే ఆయనను భగవంతుడు అని అంటామని, అలాంటి భగవంతుడే శ్రీ కృష్ణుడన్నారు. ఆయనను మాత్రమే అందరూ దైవంగా గుర్తించాలన్నారు. ఈ తత్వాన్ని తెలిపేందుకు ఇం టింటికి భగవద్గీత ప్రచారమన్నారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞాన వేదిక హుజూరా బాద్ కమిటీ అధ్యక్షుడు బాణాల రవీందర్ రెడ్డి, సభ్యులు సతీష్ చారి, జ్యోతి, చంద్రమ్మ, దివ్య, తిరుపతి, సరిత, కుమార్, స్వామి, గోపీకృష్ణ ప్రియాంక, అద్వితీయ రామస్వామి, పద్మ, రాహుల్, సిద్ధార్థ్, వంశీకృష్ణ, శకుంతల, సాయి, సౌమ్య, ఫణిందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం ఆదర్శనీయం



**భీమదేవరపల్లి నవంబర్ 06 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూర్ ప్రజా గ్రంథాలయానికి ఆదివారం ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ టి. పాపిరెడ్డి, ప్రొఫెసర్ జి. వీరన్న నాయక్, డిటిఎఫ్ మాజీ ఉపాధ్యాయ సంఘ నేత, తెలంగాణ ఉద్యమకారుడు కవ్వ లక్ష్మారెడ్డి లు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములకనూర్ గ్రామంలో ఉన్నత సౌకర్యాలు కలిగిఉన్న గ్రంథాలయం ఉండడం చాలా సంతోషం కలిగిందన్నారు. గ్రంథాల యంలో స్కూల్ బుక్స్ నుండి సివిల్స్ బుక్స్ అందుబాటులో ఉండటం అభినందనీయమన్నారు. ఉద్యోగ అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా గ్రంథాలయ యాజమాన్యం సహకరించడం చాలా ఆనందాన్ని కలిగించిందని అన్నారు. ఉద్యోగ అభ్యర్థులు సమయాన్ని సద్వియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఈ సందర్శనలో డా. ఎదులాపురం తిరుపతి, లైబ్రరీలో చదువుతున్న ఉద్యోగ అభ్యర్థులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రచారం



**ఎల్కతుర్తి నవంబర్ 06 (ప్రజామంటలు):** హుస్నాబాద్ శాసన సభ్యులు గౌరవనీయులు వొడితల సతీష్ కుమార్ హైట్రిక్ ఎమ్మెల్యేగా గెలుపే లక్ష్యంగా నేడు ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యక్రమలో భాగంగా ప్రతి ఇంటింటికీ తిరిగి కేసిఆర్ ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ మేనిఫెస్టో ను ప్రజలకు వివరించడం జరిగింది. అలాగే కారు గుర్తుకు ఓటు వేసి గౌరవనీయులు వొడితల సతీష్ కుమార్‌ని భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుర్ర సాంబమూర్తి గౌడ్ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగేడ మహేందర్, సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు మేకల బాబు, మండల పార్టీ సీనియర్ నాయకులు పిట్టల మహేందర్, ప్రహల్లాద రావు, సంపత్ రావు, శ్రీపతి రావు, శివాజీ కొమురయ్య, క్రిష్ణ సాయి, సుధాకర్, రాజు, శివకుమార్, రవీందర్, వాసుదేవ్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక విద్య ప్రమాణాల పటిష్టత 'ఎన్.ఎస్.ఎస్.' వాలంటీర్ల బాధ్యత



**కోరుట్ల నవంబర్ 06 (ప్రజామంటలు):** ప్రాథమిక ప్రమాణాల పటిష్టతను పెంచటానికి ప్రభుత్వం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో నియమించిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల బాధ్యత అని మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బూర్ల చంద్రశేఖర్ అన్నారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో పిల్లల కోసం తొలిమెట్టు సామూహిక ఉద్యమంలో భాగంగా వాలంటీర్ల నియామకానికి సంబంధించిన వర్క్ షాప్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ."కరోనా" కారణంగా ప్రాథమిక విద్య ప్రమాణాలు బాగా దెబ్బతిన్నాయని, ఆ ప్రమాణాలను పెంచడానికి జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో వాలంటీర్లను నియామకం చేయడం జరిగిందని,అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతీ శనివారం వారు ఒక గంట పాటు స్థానిక కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఆయా పాఠశాలల విద్యార్థులకు వివిధ నైపుణ్యాలలో శిక్షణ ఇస్తారని అన్నారు. దాంతో ప్రాథమిక విద్యా ప్రమాణాలు మెరుగు అవుతాయని అన్నారు. పిల్లల కోసం వాలంటీర్లు, ప్రాథమిక విద్య ప్రమాణాలను పెంచడం వారి బాధ్యత అని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు.స్థానిక కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అర్థశాస్త్ర సహాయాచార్యులు కే. వెంకయ్య మాట్లాడుతూ విద్యా ప్రమాణాల పెరుగుదల కోసం ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులకు కళాశాల విద్యా కమిషనర్ వాకాటి కరుణ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిల్లల కోసం " కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వర్క్ షాప్ నిర్వహించి, నియామకపు ఉత్తర్వులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (07-11)_times of varha main (13-2).qxd 11/7/2023 1:09 AM Page 5



# మహిళ పక్షపాతి కాంగ్రెస్ పార్టీ

## కాంగ్రెస్ పార్టీలో చేరిన 50 మంది మహిళలు



**జగిత్యాల నవంబర్ 06 (ప్రజామంటలు):** పట్టణ 48వ వార్డులో మాజీ మున్సిపల్ చైర్మెన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి చేతులు మీదుగా కండువా కప్పుకోని కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ మున్సిపల్ చేర్ పర్సన్ విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.... 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో సామాన్య ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదని 2014 తర్వాత కొత్తగా బీడీలు చేస్తున్న మహిళలకు పింఛన్ సౌకర్యం కలిపించడం లేదని బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కనీసం రేషన్ కార్డు ఇవ్వలేని 2014 లో జీవన్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఏర్పడిన అనంతరం మహిళలకు ఉపాధి కల్పించాలని జ్యూట్ బ్యాగ్ శిక్షణ మరియు కుట్టు మిషన్ పంపిణీ చేసి మహిళలకు అండగా నిలిచారని తెలిపారు. ఇప్పుడున్న ప్రభుత్వం నాయకులు మహిళల సంరక్షణ ఉపాధి ఏమాత్రం ఆలోచన చేయడం లేదని అన్నారు. కనీసం రేషన్ కార్డ్ కూడా కల్పించ లేకపోయారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతోనే నూతన రేషన్ కార్డుతో పాటు గతంలోల రేషన్ కార్డ్ పై తొమ్మిది రకాల నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సామాన్య ప్రజానీకం మహిళల సంక్షేమం కోసం ఆలోచిస్తుందని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలు మహిళల సంరక్షణ పెద్దపీట వేసిందని తెలిపారు. మహాలక్ష్మి పథకంతో ప్రతి వివాహిత గృహినికి 2500 రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించేలా ఆలోచించి మేనిఫెస్టోలో చేర్చారని మహాలక్ష్మి పథకంతో పాటు చేయూతతో వృద్ధులకు ఒంటరి మహిళలకు 4000 పెన్షన్, గృహజ్యోతి పథకంతో ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ మరియు నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం అమలు చేస్తామని తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నేను పోరాడిన చరిత్రనే నా ఆస్తి



**సైదాపూర్ నవంబర్ 06 (ప్రజామంటలు):** హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఎల్కతుర్తి మండలంలో ఎన్నికల ప్రచారం ముగించుకొని సైదాపూర్ మండలం వెళుతున్న క్రమంలో హుజురాబాద్ శివారులో ఎన్నికల కోడ్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా కారును అపడంతో, అందులో ఉన్న సూట్ కేసును, పోలీసు సిబ్బంది అదేమిటి అని ప్రశ్నించగా "ఇది నా ఆస్తి, చూపించ మంటారా" అని ఆ సూట్ కేసు ను పొన్నం ప్రభాకర్ తెరచి చూపించటం జరిగింది. ఆ సూట్ కేసులో పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఉద్యమ చరిత్ర, పార్ల మెంటు లో పొన్నం ప్రభాకర్ పెప్పర్ స్ప్రే దాడికి గురైన దృశ్యాలు, అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్, పలువురు పార్లమెంటు సభ్యులతో, తెలంగాణ రాష్ట్ర ప్రదాత శ్రీమతి సోనియా గాంధి తో సమావేశం అయిన చిత్రాలు కనిపించాయి. అక్కడున్న అధికారులతో ప్రభాకర్ మాట్లాడుతూ "నేను తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన చరిత్రనే నా ఆస్తి అని గర్వంగా, తెలంగాణ బిడ్డగా రాష్ట్రం కోసం ప్రాణాలకు తెగించి పోరాడానని, మీరు తెలంగాణ బిడ్డలు అయితే, మీరు తీసిన వీడియోను మీడియా కు పంపండి అని, తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలకు తెగించిన ఉద్యమకారుల ఘనతను చాటండి. "హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం ఎల్లప్పుడూ నాకు ఉంటుందని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం, అప్పుడు ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన నాయకుడిని ఆశీర్వదిస్తారు అని కోరారు.

### జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో

## పిల్లల కోసం తొలిమెట్టు కార్యక్రమం



**జగిత్యాల నవంబర్ 06 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యాశాఖ కమిషనర్ ఆదేశానుసారం ఉన్నత విద్యాశాఖ కమిషనర్ వాకాటి కరుణ ఆదేశానుసారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ వై. సత్యనారాయణ అనుమతితో డాక్టర్ మల్లారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన పిల్లల కోసం తొలిమెట్టు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పిల్లల కోసం తొలిమెట్టు కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు దగ్గరలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కనీస సామర్థ్యాలు పెంపొందించడం కోసం ఆటపాటలతో సృజనాత్మకతతో కూడిన పద్ధతుల ద్వారా వారానికి ఒకరోజు అనగా శనివారం రోజు బోధన చేయాలని సూచించారు. ఇప్పటికే వాకాటి కరుణ , మరియు దేవసేన, జిల్లా విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేస్తూ జిల్లా కేంద్రంతో పాటుగా మండలాలలో, గ్రామాలలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సర్వీస్ అందించడానికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థుల్లో గుణాత్మకమైన మార్పును పెంపొందించడం కోసం విద్యార్థులకు సేవ చేయాలని సూచించారని డాక్టర్ మల్లారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జగిత్యాల జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ పడాల తిరుపతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి. జమున, జ్యోత్స్న, రిజిస్టర్డ్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పేర్లను నిశితంగా పరిశీలించాలి

### ఓటర్ స్లిప్పులు ప్రతి ఒక్కరికి అందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు

### జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా




**భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 06 (ప్రజామంటలు):** జిల్లాలో ఉన్న పోలింగ్ కేంద్రాల పేర్లు, చిరునామాలు మరోసారి సరిచూసుకోవాలని, అభ్యంతరాలు ఉంటే వెంటనే సంబంధిత మండల తహసీల్దార్ కు తెలియజేయాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోలింగ్ కేంద్రాల పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో ఉన్న పోలింగ్ కేంద్రాల పేర్లు, చిరునామాలను నిశితంగా పరిశీలించాలని, ఎక్కడైనా పొరపాట్లు ఉంటే వాటి ని సరిచేసుకునేందుకు ఎన్నికల కమిష న్ అవకాశం కలిపించిందని అన్నారు. భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఉన్న 8 మండలాలో 317 పో లింగ్ కేంద్రాల ఉన్నాయని, మంథని ని యోజకవర్గంలో 5 మండలాలో 130 పోలింగ్ కేంద్రాల ఉన్నాయని , వీటిని అన్నీ రాజకీయ పార్టీలకు అందించామ ని, పోలింగ్ కేంద్రాల పేర్లు సవరించాల్సి న అవసరం ఉంటే వెంటనే సంబంధిత మండల తహసీల్దార్ కు సమాచారం అందించాలని అన్నారు. పోలింగ్ నాడు ఓటరు సరైన పోలింగ్ కేంద్రానికి చేరు కునే విధంగా సహకారం అందించేందు కు ఓటర్ స్లిప్పుల పంపిణీ పకడ్బందిగా జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, తాహసిల్దార్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల పట్టణంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



**కోరుట్ల నవంబర్ 06 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీలో యువకులు భారీగా చేరారు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నరసింగ రావు ఆధ్వర్యంలో 16 వార్డ్ లోని 20 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నర్సింగరావు వారికి పార్టీ కండువాలు కప్పి సాదర%శీ%గా ఆహ్వానించారు అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.... నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పార్టీ మేనిఫెస్టోలో పెట్టినటువంటి ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు 6 గ్యారంటీ స్కీములో భాగంగా యువకులకు ఉద్యోగ ఉపాధి కల్పనలకు అవకాశం కల్పిస్తామని ప్రభుత్వపరంగా కాలిగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని జవాడి నరసింగారావు చెప్పారు ఈ కార్యక్రమం లో కోరుట్ల పట్టణ ఉపాధ్యక్షులు, నయీమ్ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రిజ్వాన్ న్యాయవాది అబ్దుల్ హఫీజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ శ్రీనివాస్, అజహర్, రియాజ్, అదిల్, సాజిద్, అక్రమ ఆకీల్, ఇర్ఫాన్, సిరజ్, హమీద్, అతర్, అవెజ్, ఇస్మాయిల్, ఫిరోజ్, ఖలీద్, జున్ను, సమీ, హనన్న, గంగాదర్, ఇంతియాజ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ అవగాహన కార్యక్రమం




**కోరుట్ల నవంబర్ 06 (ప్రజామంటలు):** "సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ %డ% ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ ప్రోగ్రాం" (ఎస్వీఈఈపి) కార్యక్రమంలో భాగంగా ఈరోజు కోరుట్ల పురపాలక సంఘం పరిధిలోని మెప్మా రిసోర్స్ పర్సన్స్ మరియు మహిళా సంఘం సభ్యులకు "ఓటర్ అవగాహన కార్యక్రమము" మెప్మా భవనంలో నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఓటు హక్కు అందరూ వినియోగించుకోవాలని, ఓటర్ హెల్ప్ లైన్ ఆప్ డౌన్లోడ్ చేసి ఎన్నికల సంఘం సేవలు పొందాలని తెలిపారు. అలాగే మెప్మా ఏఓ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.... పట్టణంలో పోలింగ్ శాతం పెంచుటకు ఓటరు ఎక్కడ ఉన్నా పోలింగ్ ప్రాంతానికి చేరుకొని ఓటు హక్కు వినియోగించుకోవాలని, సివిజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకుని ఎన్నికలలో జరిగే అక్రమాలపై ఫిర్యాదులు చేయవచ్చునని తెలుపుతూ సివిజన్ యాప్ డౌన్లోడ్ పై అవగాహన కల్పించారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయం నుండి ప్లకార్డులతో ర్యాలీ ప్రారంభించి బస్టాండ్ మీదుగా ముఖ్య ప్రాంతాలలో ఓటు హక్కు వినియోగంపై నినాదాలతో ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. రాజేశ్వర్, మెప్మా ఏఓ శ్రీనివాస్ గౌడ్, డిఎంసి సునీత, ఇంచార్జ్ టిఎంసి సంధ్య, సిఓ శివ, మెప్మా రిసోర్స్ పర్సన్స్ మరియు పలు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఎంపిక పోటీలు

**జగిత్యాల నవంబర్ 06 (ప్రజామంటలు):** వివేకానంద మినీ స్టేడియంలో జిల్లా స్థాయి పాఠశాలల క్రీడల్లో భాగంగా అండర్ 14 అండర్ 17 బాలబాలికలకు బాస్కెట్బాల్ హ్యాండ్ బాల్ సాఫ్ట్బాల్ ఎంపిక పోటీలను నిర్వహించినట్లు జిల్లా కార్యదర్శి బి. లక్ష్మి రామ్ నాయక్ తెలిపారు ఇందులో మూడు క్రీడల్లో కలిపి 450 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు ఈ ఎంపిక పోటీల నిర్వహణలో బీడీలు పీఈటీలు విశ్వప్రసాద్, నిరంజన్, అశోక్, కృష్ణ ప్రసాద్, పుష్పలత, అజయ్, సాగర్, వేణు, వెంకటలక్ష్మి, మల్లేశ్వరి, విజయ, దయాకర్, తిరుమలేష్ లో పాల్గొన్నారు.



## నియోజకవర్గ హమాలీ సంఘం ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కుమార్‌కు సంపూర్ణ మద్దతు భరోసా



**జగిత్యాల నవంబర్ 06 (ప్రజామంటలు):** జగిత్యాల పార్టీ కార్యాలయం మోతే రోడ్డు లో హమాలీల సంఘం సభ్యులు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కు మర్యాద పూర్వకంగా కలిసి ఎన్నికల్లో మద్దతు ఇస్తామని ప్రకటించారు.... ఈసందర్భంగా ఎమ్మెల్యే జగిత్యాల పట్టణాన్ని విద్య,వైద్యం,అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, మద్దతు తెలిపిన హమాలీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ ముస్కు నారాయణ రెడ్డి, పట్టణ పార్టీ కార్యదర్శి ప్రశాంత్ రావు, ఆరుముళ్ల పవన్, ఎల్.జి. రమేష్, తిరుమలయ్య, జిల్లా, పట్టణ అధ్యక్షులు కోమురయ్య, రాజ మల్లు, తదితరులు పాల్గొన్నారు.

## దావ సురేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలోకి తిప్పన్నపేట గ్రామ యువత



**జగిత్యాల నవంబర్ 06 (ప్రజామంటలు):** జగిత్యాల అర్బన్ మండల తిప్పన్నపేట గ్రామానికి చెందిన ఉప్పులేటి కిషోర్ మరియు వారి మిత్రులు 30 మంది బిఆర్ఎస్ యువ నాయకులు దావ సురేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరగా బిఆర్ఎస్ పార్టీ కండువా వేసి ఆహ్వానించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, మాజీ మంత్రి రాజేశం గౌడ్. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పడాల శ్రీనివాస్, వాసాల వెంకటేశ్వర్లు, శాంతపు రావు, మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, పాక్స్ చైర్మన్ చైర్మన్ సందీప్ రావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 3వ రోజు కొనసాగుతున్న శత చండీయాగం





**జగిత్యాల నవంబర్ 06 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో శత చండీయాగం సోమ వారం స్థాపిత దేవతల ఆరాధన గణపతి హవనము, అప మృత్యు నివారణకై పరమశివునికి బిల్వార్చన, దుర్వార్చన, అమ్మవారికి ఫల పంచామృత భిషేకం, సహస్ర నామార్చన, సుహాసిని పూజ నిర్వహించారు. పంచ కుండాత్మక శత చండీయాగం సభాపతి తిగుళ్ల విషు శర్మ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నది. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు నిర్వాహకులు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.

## సువిధ యాప్ ను సద్వినియోగం కోవాలి

### జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా




**భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 06 (ప్రజామంటలు):** గతంలో ఎన్నికల ప్రచారానికి సమావేశం నిర్వహించాలంటే కాగితంపై రాసి కార్యాలయాల చుట్టూ తిరిగితే అధికారుల అనుమ తులు ఇచ్చేవారు. సమయం వృథా అయ్యేది. ప్రస్తు తం ఎన్నికల సంఘం సువిధ యాప్ ను తీసుకొ చ్చింది. అధికారుల వద్దకు వెళ్లాల్సిన పనిలేదు. యాప్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే అనుమతులు జారీ చేస్తారు. ప్రస్తుతం ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. నామినేషన్ వేయగానే అభ్యర్థులు సభలు, సమా వేశాలపై దృష్టి సారిస్తారు. ర్యాలీలతో హోరెత్తి స్తారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఎన్నికల సంఘం ప్రచార పర్వంలో నిబంధనలు విధించింది. అభ్యర్థులు ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించాలన్నా ముందస్తు అనుమ తులు పొందాల్సి ఉంటుంది.దీని కోసం సువిధ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

### ఇలా దరఖాస్తు చేయాలి:

చరవాణిలో గూగుల్ ప్లేస్టోర్ నుంచి సువిధ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి.సమావేశం నిర్వహించే వివరాలతో పాటు ఏ విధమైన అను మతులు కావాలో యాప్లో నమోదు చేయాలి.మీసేవలో చలానా చెల్లించా లి.చలానా రసీదు, సువిధలో నమోదు చేసిన వివరాలు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోఅందజేయాల.దరఖాస్తు ఎన్నికల అధికారికి చేరిన 48 గంట ల్లోగా ఎలాంటి జాప్యం చేయకుండా అనుమతులు జారీ చేస్తారు.ఏదైనా కారణంతో అనుమతుల్లో జాప్యం జరిగితే సంబంధిత రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకోవచ్చు.

### వీటికి అవసరం:

ప్రచారంలో వినియోగించే కార్లు, ద్విచక్ర వాహనాలు, ఇంటింటి ప్రచారానికి, ప్రజలతో కలిసి ర్యాలీలు నిర్వహించేందుకు, సభల నిర్వహణ, సమావేశాలు ఏర్పాటు చేయడానికి, తాత్కాలిక ఎన్ని కల కార్యాలయం ఏర్పాటు చేయడానికి, లౌడ్ స్పీకర్లు, జెండాలు, గోడపత్రి కలు, కర పత్రాల, వీడియో ఆడియోల వినియోగం తదితర వాటి కోసం ఐ .డి.ఓ.సి. జి. 13 లోని ఎం. సి.ఎం.సి. ద్వారా అనుమతులు తీసుకోవాలనీ జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

## కాంగ్రెస్‌లోకి బిజెపి నేత గండు రమేష్ గౌడ్?

### అనుచరులతో కలిసి కాంగ్రెస్‌లో చేరే యోచన



**భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 06 (ప్రజామంటలు):** భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ఆకినపల్లి గ్రామానికి చెందిన గౌడ సంఘం సొసైటీ అధ్యక్షుడు గండు రమేష్ గౌడ్ మంగళవారం తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ లో చేరుతున్నట్టు సమాచారం. రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లేందుకు మంతనాలు జరుపుతున్నట్టు సమాచారం. గండు రమేష్ గౌడ్ బిజెపిలో క్రియాశీలక పాత్ర పోషించి, పార్టీ పటిష్టత కోసం విశేష కృషి చేశారు. గత కొన్ని రోజులుగా ఆయన పార్టీకి దూరంగా ఉంటూ వస్తున్నా రు. తెలంగాణ సెంటి మెంటుతో గత 10 సంవత్స రాలుగా అధికారా న్ని చేపట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను, అవినీతి పాలనను చూసి విసుగెత్తిన ఆయన ఎలాగైనా బీఆర్ఎస్ పార్టీని ఓడించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు మొగ్గుచూపిస్తున్నట్టు ఈ విషయం తన అనుచరులకు తెలపడం గ్రామంలో చర్చనీయాంశమైంది. ఆయన చేరికతో కాంగ్రెస్ పార్టీకి మరింత లాభం చేకూరే అవకాశాలు ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం




**కోరుట్ల నవంబర్ 06 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ అఫ్ కోరుట్ల మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవ దుర్గ అధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం సోమవారం రోజు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ కుందారపు మహేందర్ - ప్రేమలత ల సహాయ సహకారాలతో రేకుర్తీ కంటి ఆసుపత్రి చైర్మన్ వైస్ చైర్మన్ లు అయిన లయన్ కొండా వేణు మూర్తి మరియు లయన్ చిదుర సురేష్ సహాకారంతో రేకుర్తి వైద్యులచే మేడిపల్లి మండలంలో శ్రీ క్రిష్ణ వేణి టాలెంట్ స్కూల్ లో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఇట్టి క్యాంప్ లో 96 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారిలో ఆపరేషన్ కు అవసరమైన 35 మందిని గుర్తించి వారికి కాటరాక్ట్ సర్జరీ చేయుటకు రేకుర్తీ హాస్పిటల్ కు క్లబ్ స్వంత బస్సులో రెకుర్తీ ఆసుపత్రికి తీసుకు వెళ్లడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రెండు క్లబ్ ల కార్యదర్శిలు కుందారపు మహేందర్ - ప్రేమలత, ట్రేసరర్ లు కొండబత్తిని క్రిష్ణ - రాధిక, జిల్లా నాయకులు గుంటుక చంద్ర ప్రకాశ్, వడ్డేపల్లి శ్రీనివాసన్, అల్లాడి శోభ మరియు క్లబ్ సభ్యులు అల్లాడి ప్రవీన్, చాప కిశోర్, అలిమిల్లా ఉష కిరణ్, పొతని ప్రవీన్ కుమార్, పోల రఘు , జక్కని ధనంజయ్, కనపర్తి శ్రీనివాస్, పిడుగు గుణా కర్ , శ్రీనివాస్, పొతని శ్రీలత, పోల హిమబిందు, వద్దే పల్లి గాయత్రి, స్కూల్ యాజమాన్యం కుందారపు జితేందర్, గ్యాద నాగరాజు, దాసరి గంగాదర్, పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కారోబార్ల సమస్యలు పరిష్కరిస్తాం

### పొన్నం ప్రభాకర్



**చిగురుమామిడి నవంబర్ 06 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో ఎలక్షన్ ప్రచారంలో భాగంగా గునుకులపల్లి గ్రామంలో కరీంనగర్ మాజీ ఎంపీ ప్రస్తుతం హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ను రాష్ట్ర గ్రామ పంచాయతీ కారోభర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భింగి గణేష్ చిగురుమామిడి మండల కారోభర్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కారోభార్లు గ్రామ పంచాయతీ కారోబార్ల సమస్యల పైన కలవడం జరిగింది. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కారోబార్లకు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రత్యేక హొదా కల్పించి మల్టీ పర్పస్ విధానాన్ని తొలగిస్తామని అదే విధంగా కారోభార్లకు అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శి హొదా కల్పించి దానికి తగ్గటుగా జీతాలు ఇప్పిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసం మీరు చాలా కష్టపడ్డారని ఎంపీగా గెలుపొంది నప్పుడు బంగారు తెలంగాణ అవుతుందని అనుకున్నాను కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ వాళ్ళందరిని మేము ఉన్నప్పుడు మంచి జీతాలతో ప్రతినెల ఒకటో తారీకు జీతాలు ఇచ్చేవారిమని కొట్లాడి సోనియమ్మ ఇచ్చిన తెలంగాణలో చిన్న చిన్న జీతాలు తీసుకునే వారికి కూడా ఈ ప్రభుత్వం జీతాలు చెల్లించని పరిస్థితి ఉందన్నారు మేము ఉన్నప్పుడు గ్రామపంచాయతీలో పనిచేసే కారోబార్లకు ప్రత్యేక హొదా విలువలతో కూడిన జీవనం ఉండేదని నేను కలలు కన్నా తెలంగాణలో భారత రాష్ట్ర సమితి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కారోబార్లకు జీవో నెంబర్ ఎంఎస్ 51 తేదీ 14 10 2019 ద్వారా మల్టీపర్పస్ వర్కర్లుగా తీసుకువచ్చి పేన్నుబట్టి రాయాల్సిన కారోబార్లను పన్నులు వసూలు చేయాల్సిన కారోబార్ బిల్ కలెక్టర్లను అన్ని పనులును కలిపి చేయాల్సిందిగా జీవోను తీసుకువచ్చి కారోబార్ల యొక్క మానసిక స్థితులను కృంగిపోయే విధంగా చేస్తూ నియంతృత్వ పాలన చేస్తున్నారని తెలిపారు వచ్చేది తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అని మళ్ళీ మిమ్ములను అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శిగా చేస్తామని తెలిపారు. గ్రామపంచాయతీ కారోభర్ల ప్రధాన డిమాండ్లను రాష్ట కమిటీ ఇవ్వడం జరిగింది. గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కారోబార్లు రాష్ట్రవ్యాప్తంగా 4662 మంది కలరు . తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీలో పనిచేస్తున్నటువంటి కారోబార్లు పీజీ లు డిగ్రీలు చదువుకున్నవారు ఉన్నారు గత 20 నుండి 30 సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ లో ఇంటి పన్ను వసూలు చేయడం గ్రామ రికార్డులు రాయడం జనన మరణాలు నమోదు చేయడం రాష్ట ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వాలు తీసుకువచ్చే సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లడం లాంటి ఎన్నో పనులు చేస్తున్న కారోబార్లను మల్టీపర్పస్ విధానం నుండి తొలగించాలి కారోబార్లకు పంచాయతీ కార్యదర్శి సహాయ కార్యదర్శిగా నియమించాలి. గ్రామ పంచాయతీలో పనిచేస్తున్నఎవరి కేటగిరీల వారిగా పంప్ ఆపరేటర్ ఎలక్ట్రీషియన్ సపాయి ట్రాక్టర్ డ్రైవర్ ఎవరి పని వారే చేసే విధంగా ఉండాలి కనీస వేతనం 15,600 చెల్లించాలి. గ్రామపంచాయతీ సిబ్బందికి ఇచ్చే వేతనాలు సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ ఇచ్చే గ్రామపంచాయతీ నిధుల నుండి కాకుండా నేరుగా ప్రభుత్వమే బడ్జెట్ కేటాయించి ప్రతి నెల 1వ తారీకు జీతాలు చెల్లించాలి గ్రామపంచాయతీ ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పిస్తూ ప్రమాదవశాత్తు మరణించినట్లయితే వారి కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సహాయం ప్రభుత్వమే కల్పించాలని రాష్ట్ర కారోబార్ల సంఘం పొన్నం ప్రభాకర్ ను కోరడం జరిగింది. వారు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పై సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి గణేష్, కరీంనగర్ జిల్లా గ్రామపంచాయతీ అధ్యక్షులు మారెళ్ళ రాజేష్, రాష్ట కార్యవర్గ సభ్యులు గందే అనురాధ పైసా శంకర్ బాబు, అనీల్, పరశురాములు, సాంబయ్య, మానకొండూర్ గ్రామ పంచాయతీ కారోబార్లు తాల్లపెల్లి అంజయ్య, సంక శ్రీనివాస్, మిగతా ఉమ్మడి కరీంనగర్ జిల్లా గ్రామ పంచాయతీ కారోబార్లు పాల్గొన్నారు.

# గెలిపిస్తే హుస్నాబాద్ అభివృద్ధి కోసం పాటుపడతా

**సైదాపూర్ నవంబర్ 06 (ప్రజామంటలు):** సైదాపూర్ మండల పలు గ్రామాల్లో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మీ బిడ్డగా, మీ గౌరవం కాపాడాను. ఎమ్మెల్యే గా గెలిపిస్తే హుస్నాబాద్ నియోజకవర్గ గౌరవాన్ని నేను కాపాడుతానని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రచారం కార్యక్రమంలో భాగంగా పొన్నం సోమవారం సైదాపూర్ మండలంలోని నల్లని రామయ్య పల్లె, గొడిశాల, గుజ్జులపల్లె, ఎల్లంపల్లి, రాములపల్లి, ఎలా పోతారం, రామ చంద్ర పూర్ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అసమర్థత ఎమ్మెల్యే పాలనలో హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని, ఎమ్మెల్యే నిద్రలో ఉన్నాడని తనని గెలిపిస్తే హుస్నాబాద్ అభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీ నేరవేర్చని బీ ఆర్ ఎస్ పార్టీ వాళ్లు వచ్చి ఓట్లు అడిగితే నిలదీయాలని అన్నారు. మాటల గారడీ తో అధికారం లోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం లక్షల కోట్లు వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోతుండటం టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నేరీవర్చబోయే ఆరు గ్యారెంటీ పథకాలను పొన్నం ప్రజలకు వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల రూ. 2500 ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ఇవ్వబడుతుందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా పథకం, గృహ జ్యోతి, యువ వికాసం పథకాల గూర్చి వివరించారు. పేద వాళ్లకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షల సాయం చేస్తుందని తెలిపారు. వృద్ధులకు రూ. 4 వేల చేయూత ఫించన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంత సుధాకర్, జిసోనియమ్మ విజయ భేరి సభలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను పొన్నం ప్రజలకు వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల రూ. 2500 ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ఇవ్వబడుతుందని,



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా పథకం, గృహ జ్యోతి, యువ వికాసం పథకాల గూర్చి వివరించారు. పేద వాళ్లకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షల సాయం చేస్తుందని తెలిపారు. వృద్ధులకు రూ. 4 వేల చేయూత ఫించన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు రాఘవులు, మండల పార్టీ అధ్యక్షులు దోంత సుధాకర్, మాజీ జడ్పీటిసి గుండవరపు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్ట పల్లి కిష్టయ్య, ఎలబోతారం ఎంపిటిసి చాంద్ పాషా, మల్లయ్య, మాజీ సర్పంచ్ పోగు రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘు, రాజ్ కుమార్, సనత్ రెడ్డి, పలు గ్రామ శాఖల అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



జనగామ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి.హెచ్. శివలింగయ్య జిల్లా పరిధిలోనీ కొమురవెల్లి మండలం ఐనాపూర్‌లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ తనిఖీ.



నిజామాబాద్, బోధన్ మీటింగ్ కి వెళ్లిన మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యను వారి నివాసంలో పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించి ఆహ్వానం పలికిన మాజీ ఎంపీ ప్రస్తుత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

## మూడవ రోజు జనగామలో నామినేషన్లు




**జనగామ నవంబర్ 06 (ప్రజామంటలు):** జనగామ నియోజకవర్గంలో జనగామ ఆర్డివో/ఆర్ఓ కార్యాలయంలో సోమవారం ఇండిపెండెంట్ అభ్యర్థిగా తరిగొప్పుల మండలం సోలిపురం గ్రామానికి చెందిన సి.హెచ్. అర్జున్ నామినేషన్ దాఖలు చేశారు. (099) స్టేషన్ ఘన్‌పూర్ (ఎస్.సి) కె. యేసు బాబు, ధర్మ సమాజ్ పార్టీ నుండి నామినేషన్ వేశారు. పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎర్రబెల్లి దయాకర్, ఉషాదేవి ఎర్రబెల్లి రావు నామినేషన్ దాఖలు చేశారు. ధర్మ సమాజ్ పార్టీ నుండి బూడిద సునిల్ నామినేషన్ వేశారు.

## గ్రహణ మొర్రి, గ్రహణ శూల స్క్రీనింగ్ క్యాంపు



**జనగామ నవంబర్ 06 (ప్రజామంటలు):** జనగామ జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో గ్రహణ మొర్రి-గ్రహణశూల స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపునకు ముఖ్యఅతిథిగా జిల్లా విద్యా శాఖ అధికారి కె. రాము మాట్లాడుతూ... మూడు నుండి 19 సంవత్సరాల వయస్సు గల గ్రహణ మొర్రి పిల్లలకు బసవతారకం ఆసుపత్రి హైదరాబాదులో ఉచితంగా ఆపరేషన్ చేయించడం జరుగుతుందని అన్నారు. సెక్టోరియల్ ఆఫీసర్ బి. నరసింహారావు మాట్లాడుతూ.... ఇట్టి క్యాంపును ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ స్క్రీనింగ్ క్యాంపుకు 12 మందిని స్క్రీనింగ్ చేయగా 10 ఆపరేషన్ కొరకు గుర్తించామని, బసవతారకం ఆసుపత్రి హైదరాబాద్‌లో ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బసవతారకం హాస్పిటల్ లో డా. డి. ముకుంద రెడ్డి, డాక్టర్ జోషి లు, ఐఇఆర్పిలు విజేందర్, మల్లికార్జున్, నీరజ, శోభారాణి, రామతులసి, వివిధ గ్రామాల నుండి వచ్చిన దివ్యాంగ పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అవినీతి రాజకీయాలను తరిమికొట్టండి



**జనగామ నవంబర్ 06 (ప్రజామంటలు):** ప్రస్తుతం జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నీతి నిజాయితీ పరులను ఎన్నుకోవడం వల్ల రాష్ట్రం అభివృద్ధి చెందడంతోపాటు ప్రజలు సుభిక్షంగా ఉంటారని ప్రజలు గాబారా పడకుండా నీతిపరులైన నాయకులను ఎన్నుకొని అత్యధిక మెజారిటితో గెలిపించాలని సిపిఎం జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కార్మిక, కర్షక కష్టజీవుల సిపిఎం జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి తన సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని జనగామ మున్సిపల్ కార్మికులను, నర్మెట, తరిగొప్పుల మండల కేంద్రాలలో ప్రజలను కలిసి ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సుంచు విజేందర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు బోట్ల శ్రీనివాస్ లతోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొమ్మూరి గెలుపు కోరుతూ మహిళ కాంగ్రెస్ ప్రచారం..



**జనగామ నవంబర్ 06 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలోని కుర్మ వాడ, వివర్స్ కాలనీలో మహిళ కాంగ్రెస్ పార్టీ నాయకులు, జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గెలుపు కోసం గడప గడపకు తిరుగుతూ ప్రచారం చేశారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కోడలు కొమ్మూరి దివ్య వివరించారు. వారితో పాటు భువనగిరి మహిళా కాంగ్రెస్ అబ్జర్వర్ శాంతా ఫిలిం, జనగామ జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిరా, జనగామ మున్సిపల్ కౌన్సిలర్ వంగాల కళ్యాణి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఆలేటి లక్ష్మి, సిద్దేంకి గ్రామ సర్పంచ్ సుంకరి నిర్మల, జనగామ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని జయ, చెనోజు విజయ లక్ష్మి, బిర్రు చందన, బిర్రు శ్రీలత, మునిబేగం, కూకట్ల సుజాత, బీమనాదం చందన, ఎనగందుల లావణ్య, పిఎసిఎస్ వడ్లకొండ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, ఆలేటి సిద్దిరాములు, జాయ మల్లేష్, బోరెల్లి సిద్దులు, బిర్రు సత్యనారాయణ, ఎనగందుల వెంకటేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ కాంగ్రెస్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన నవజ్యోతి విద్యార్థులు



**కోరుట్ల నవంబర్ 6(ప్రజా మంటలు ):** ఈ నెల నాల్గవ తేదిన జగిత్యాల లో నిర్వహించిన 31 వ జాతీయ సైన్స్ కాంగ్రెస్ లో కోరుట్ల పట్టణానికి చెందిన నవ జ్యోతి పాఠశాల విద్యార్థులు జి స్రవంతి మరియు దీక్షిత రాష్ట్ర స్థాయికి ఎంపికైనారు వీరిని డి ఈ ఓ డాక్టర్ బి జగన్మోహన్ రెడ్డి మరియు సైన్స్ ఆఫీసర్ బాజోజి శ్రీనివాస్ మరియు సైన్స్ కోఆర్డినేటర్ మత్స్య రాజశేఖర్ ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగినది మరియు స్కూల్ ప్రిన్సిపల్ సుజాత సుకుమార్ మరియు కరస్పాండెంట్ అభినందించారు.

## రేణుకుంట్ల మురళి, రేఖ దంపతులకు స్వర్ణకంకణ పురస్కారం



**జనగామ నవంబర్ 06 (ప్రజామంటలు):** జనగామ పట్టణానికి చెందిన ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ పోయెట్, రైటర్, ఆథర్, సనత్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్, విశ్వంభర సాహిత్య సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ తెలుగు కవి,గాయకులు, ప్రధానోపాధ్యాయులు రేణుకుంట్ల మురళి, కవయిత్రి రేణుకుంట్ల రేఖలకు స్వర్ణ కంకణం పురస్కారం లభించింది. తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్, ఫిలిం భవన్ లో జరిగిన జాతీయ శతాధిక కవి సమ్మేళనం లో ఇరు రాష్ట్రాలకు చెందిన కవులు, రచయితలు, గాయకులకు ఘనంగా సన్మానించారు. భవానీ సాహిత్య వేదిక అధ్యక్షులు డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ సంపాదకీయం" కవన కలశం" పుస్తకం ఆవిష్కరణ సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించగా తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి అధ్యక్షులు గంటా జలంధర్ రెడ్డి, ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి, డాక్టర్ రాధా, మల్లారెడ్డి, పొద్దుటూరి హరికృష్ణ, ఆంధ్రప్రదేశ్ జానపద అకాడమీ తొలి అధ్యక్షులు డాక్టర్ అక్కిరాజు సుందర రామకృష్ణ చేతుల మీదుగా శాలువా, స్వర్ణ కంకణంతో మురళి, రేఖ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కవులు, కళాకారులు, రచయితలు, విద్యావేత్తలు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



**జగిత్యాల పట్టణ ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షులు బోరగల్ల నాగరాజు ఆధ్వర్యంలో 30 మంది ట్రాలీ యూనియన్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరగా కండువా వేసి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, డీజిల్ ఆటో యూనియన్ అధ్యక్షులు తొలి ప్రేమ శ్రీనివాస్, జగిత్యాల ఛాంబర్ ఆఫ్ కామర్స్ సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ రావు, తదితరులు పాల్గొన్నారు.**

## జనగామ నియోజకవర్గంలో కుమ్మర్లు ఏ రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వలేదు



**జనగామ నవంబర్ 06 (ప్రజామంటలు):** జనగామ నియోజకవర్గంలో కుమ్మర్లు ఏ రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వలేదని, కుమ్మరి కులానికి చెందిన కొంతమంది చిల్లర నాయకులతో బిజెపి అభ్యర్థి కావాలని పత్రిక ప్రకటన చేయించారని తెలంగాణ కుమ్మర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు తల యాదగిరి అన్నారు. జనగామలో ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ కుమ్మర్ల సంఘం 1355/07ఏ రాజకీయ పార్టీకి అనుబంధ సంస్థ కాదన్నారు. కుమ్మర్లుల స్థితిగతులు, సంక్షేమంపై ఆర్థికంగా సామాజికంగా రాజకీయ అవకాశాలు కల్పిస్తారో ఆ రాజకీయ పార్టీకి కుమ్మరి సంఘం జిల్లా కమిటీ పక్షాన మా సంపూర్ణ మద్దతు అని తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 20 వేల కుటుంబాల పైచిలుకు కుమ్మర కుటుంబాలు ఉన్నారని,కొంతమంది చిల్లర డబ్బులకు ఆశపడి బిఆర్ఎస్ లో కార్యకర్తగా ఉంటూ బిజెపికి మద్దతు ఇస్తామని కులాన్ని తాకట్టుపెట్టే ప్రయత్నం చేస్తా ఉన్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు వంగపల్లి సత్యం వంగపల్లి కుమార్ గాగీలాపురం రవికుమార్, జనగామ నియోజకవర్గం అధ్యక్షుడు అనంతరం సుధాకర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గార్ణపెల్లి మల్లేష్, మండల నాయకులు పాల్గొన్నారు.

## జగిత్యాల పెయింట్స్ షాప్ ఓనర్స్ కార్యవర్గం ఎన్నిక



**జగిత్యాల నవంబర్ 06 (ప్రజామంటలు):** జగిత్యాల పెయింట్స్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా తీగల సూర్యప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర రంజిత్ కుమారులు ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తీగల సూర్య ప్రసాద్, ఉపాధ్యక్షులుగా భోగ చిన్న గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర రంజిత్ కుమార్, జాయింట్ సెక్రటరీగా బూసి రాజేందర్, కోశాధికారిగా గోనెల మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏగోలపు సంతోష్ లు ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా ఎలుగంటి శ్రీనివాస్, ఏగోలపు శ్రీనివాస్, వోడ్డెపెల్లి సాయి చంద్ లను ఏకగ్రీవకంగా ఎన్నుకున్నారు. గౌరవ సలహదారులుగా గుడికందుల శ్రీనివాస్, సాంబారి శ్రీనివాస్, వూరేడి భాస్కర్ లను ఎన్నుకున్నారు. అనంతరం జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఛాంబర్ ఆఫ్ కామర్స్ జగిత్యాల అధ్యక్షులు కమటాల శ్రీనివాస్ తోపాటు కార్యవర్గం శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ కో ఆర్డినేటర్‌గా రాకేష్



**జమ్మికుంట నవంబర్ 06 (ప్రజామంటలు):** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఒబిసి సెల్ కోఆర్డినేటర్ గా పూరెళ్ళ రాకేశ్ ని మరియు జాయింట్ కోఆర్డినేటర్ గా చిన్నింటి నాగేంద్ర గారు నూతనంగా నియామకం జరిగినందుకు గాను మాజీ జెడ్పిటిసి అరుకాల వీరేశలింగం గారు మరియు జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాకేశ్, నాగేంద్ర మాట్లాడుతూ.... ఈ నియామకం జరిపిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఒబిసి సెల్ అధ్యక్షులు నూతి శ్రీకాంత్ గౌడ గారికి మరియు సహకరించిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కి మరియు రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు బల్మూర్ వెంకట్, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితెల ప్రణవ్, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కవ్వంపెల్లి సత్యనారాయణ, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ని నియోజకవర్గంలో బలోపేతం చేసి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితెల ప్రణవ్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ సలీం పాష, కాంగ్రెస్ నాయకులు జున్నూతుల మారుతి, పోతుల శ్రీనివాస్, చిలువేరు రాజమౌళి, గుల్లీ సమ్మయ్య, గడ్డం రమేష్ లింగంపల్లి లింగారావు, రోమాల రాజ్ కుమార్, మైసా సురేష్, గుర్రపు మురళి, చెంచాల శ్రీనివాస్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పల్లె బక్కస్వామి జ్ఞాపకార్థం బియ్యం పంపిణీ



**జమ్మికుంట నవంబర్ 06 (ప్రజామంటలు):** జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో వంగ మొగిలి టంగుటూరి మైసమ్మ పింగళి రాజమ్మ అనారోగ్యంతో మృతి చెందారు కోరపల్లి గ్రామానికి చెందిన పల్లె లవ కుమార్ గౌడ్ వారి నాన్న పల్లె బక్క స్వామి గౌడ్ జ్ఞాపకార్థం ఒక్కో కుటుంబానికి 50 కిలోల చొప్పున బియ్యాన్ని పంపిణీ చేశారు అదేవిధంగా గ్రామానికి చెందిన నూతి కాడి విజయ అనారోగ్యంతో బాధపడుతుండగా వారి కుటుంబానికి వెయ్యి రూపాయల నగదు తో పాటు 25 కిలోల బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో గిరివేన సతీష్ యాదవ్ పాల్గొన్నారు.

## టిఎస్ఎన్పిడిసిఎల్ అంతర్గత సమర్థత అభివృద్ధి సమావేశం

### పాల్గొన్న ఎస్.ఈ. జి. సత్యనారాయణ



**జగిత్యాల / గొల్లపల్లి నవంబర్ 06 (ప్రజామంటలు):** టిఎస్ఎన్పిడిసిఎల్, జగిత్యాల పరిధిలోని మల్యాల సబ్ డివిజన్, గొల్లపల్లి సబ్ డివిజన్ పరిధి లోని విద్యుత్ ఓఅండ్ఎం సిబ్బంది అంతర్గత సమర్థత అభివృద్ధి కోసం శిక్షణ మరియు విద్యుత్ సంస్థ అభివృద్ధి కోసం అవగాహనా సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశం లో ఎస్ఈ, జి. సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ.... వినియోగదారుల సమస్య లను వెంటనే పరిష్కరించాలని, 33కే వి, 11కే వి లైన్ ల నిర్వహణ తరుచుగా చేస్తూ కరెంట్ అంతరాయం లేకుండా సరఫరా చేయాలనీ,100% బిల్లులు వసూలు చేయాలనీ, విద్యుత్ బిల్లులు ఆన్లైన్లో చెల్లించేలా అవగాహనా కల్పించాలని, కరెంట్ బిల్లులు సమయానికి కొట్టి ఇవ్వాలని, రైతులకు బోర్ మోటార్ కనెక్షన్లకు కావలిసిన ట్రాన్స్ ఫార్మర్లు, పోల్ లు వెంటనే అందచేయాలనీ, కాలి పోయిన, పాడైన మీటర్లను వెంటనే మార్చి సరి అయినా బిల్లులు అందచేయాలనీ, చెడిపోయిన ట్రాన్స్ఫార్మర్ లను వెంటనే మార్చి పంటలు ఏండి పోకుండా కాపాడాలని, విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొని పనులు చేయాలని, అలాగే వినియోగదారులు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తల గురించి అవగాహనా కల్పించాలని, ట్రాన్స్ ఫార్మర్ లు కాలిపోకుండా లైన్లు పరిశీలించాలని, సూచనలు చేశారు.

# పేదలు గొప్పగా ఉండాలనేది తమ లక్ష్యం..

### రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్..బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

### ఇంటింటా పాదయాత్ర చేస్తూ ప్రచారం




**సనత్ నగర్ నవంబర్ 06 (ప్రజామంటలు):** పేదలు గొప్పగా ఉండాలనేది తమ లక్ష్యమని సనత్ నగర్ అసెంబ్లీ బీ ఆర్ ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పద్మారావు నగర్, నాగదేవత టెంపుల్, ఈశ్వరమ్మ బస్తీ, హమాలీ బస్తీ, చిదానందం కాలనీ ప్రాంతాలలో పాదయాత్ర గా ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్ద మంత్రిని శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, మంగళ హారతులు పట్టి ఘన స్వాగతం పట్టారు. ఈశ్వరమ్మ బస్తీ, పద్మారావు నగర్ ఏరియా బస్తీల్లో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించామని, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే మళ్ళీ వచ్చేది బీ ఆర్ ఎస్ ప్రభుత్వమే కనుక మిగిలిన సమస్యలను కూడా పరిష్కరిస్తామని వెల్లడించారు. నిరుపేదలు అత్యధికంగా నివసించే హమాలీ బస్తీలో అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం ఎన్నికలు పూర్తయిన తర్వాత చేపట్టి తీరుతామని స్పష్టం చేశారు. ఇటీవలనే ఎంతో ఘనంగా నూతన బొడ్రాయిని ప్రతిష్ఠించుకోవడం జరిగిందని చెప్పారు. మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.400 లకే వంట గ్యాస్ సిలెండర్ అందజేయబడుతుందని, రేషన్ ద్వారా సన్నబియ్యం, 2 వేలు ఉన్న పెన్షన్ ను సంవత్సరానికి రూ.500 చొప్పున పెంచుతూ రూ.5 వేల వరకు పెంచనున్నట్లు తెలిపారు. రూ.15 లక్షల వరకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తామన్నారు. ప్రజల అభివృద్ధి కోసం పాటుపడుతున్న బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. మంత్రి వెంట ప్రచారంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, పద్మారావు నగర్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు పాష, యాదగిరి యాదవ్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, హమాలీ బస్తీ అధ్యక్షుడు సుభాష్, సత్యనారాయణ, సంపత్ ఉన్నారు. మంత్రికి సాయి విజ్ఞాన భారతి కాలేజి విద్యార్థులు గులాబి పూల ను అందజేసి ఘన స్వాగతం పలికారు. కళాశాల కరస్పాండెంట్ సాయి బాబా మంత్రిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. పద్మారావు నగర్ లోని లక్ష్మి అపార్ట్మెంట్, సప్తగిరి అపార్ట్మెంట్ వాసులతో వేరువేరుగా సమావేశమైనారు. ఈ సమావేశంలో లక్ష్మి అపార్ట్మెంట్ అధ్యక్షులు వామాక్షి దేవి, రామారావు, పుష్యంత్ రెడ్డి, వజీర్ మోహన్, సంజయ్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీధర్, వివేక్, అశ్విన్ కుమార్, వినయ్, వెంకట్రావ్ పాల్గొన్నారు. బీజేపీ, కాంగ్రెస్ కు చెందిన రాంగోపాల్ పేట డివిజన్ యువకులు వెస్ట్ మారేడ్ పల్లిలో మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. అలాగే పద్మారావునగర్ లో 55 మంది బీఆర్ఎస్ లో చేరారు. ఎం.ఎన్.కే అపార్ట్ మెంట్ వాసులతో మంత్రి ఫేస్ టు ఫేస్ నిర్వహించారు. అపార్ట్ మెంట్ అనేక సమస్యలు పరిష్కారించామని, ఇంకా పెండింగ్ ఏమైన ఉంటే వాటిని కూడ తీరుస్తామన్నారు. ఓటు హక్కు వృధా చేయవద్దని, తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

## నేడు నెల్లి లక్ష్మీనారాయణ జయంతి ఉత్సవం



**సికింద్రాబాద్ నవంబర్ 06 (ప్రజామంటలు):** తొలితరం తెలంగాణ ఉద్యమ నాయకుడు, అమరవీరుల స్మారక స్థూపానికి శంకుస్థాపన చేసిన గొప్ప తెలంగాణ వాది, మేయర్, ఎమ్మెల్యే దివంగత నెల్లి లక్ష్మీనారాయణ జయంతి ఉత్సవాలను ఈనెల 7 మంగళవారం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ముదిరాజ్ సంక్షేమ సమితి నాయకులు అల్లం దుర్గం సురేశ్, పొట్లకాయల వెంకటేశ్వర్ పేర్కొన్నారు. చరిత్రను కాల రాయడం ఎవరి తరం కాదని, వాస్తవాలు ఎప్పుడు జనాల హృదయాల్లో భద్రంగా ఉంటాయన్నారు. అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి ఆదేశాలను దిక్కరించి, ధైర్యంగా గన్ పార్కులో అమరవీరుల స్థూప నిర్మాణానికి శంకుస్థాపన చేసిన గొప్ప నాయకుడు నెల్లి లక్ష్మీనారాయణ అని వారు కొనియాడారు. గన్ పార్కులో జరిగే నెల్లి లక్ష్మీనారాయణ జయంతి ఉత్సవాలకు తెలంగాణ వాదులంతా తరలి రావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## జగిత్యాల 10వ వార్డులో దారుణం

**జగిత్యాల నవంబర్ 06 (ప్రజామంటలు):** మల్యాల మండలం రాజారాం గ్రామం కు చెందిన పిట్టల గంగ నర్సయ్య హత్యకు గురయ్యాడు. మృతుడు జగిత్యాల 10 వ వార్డులో ఓ నామకరణ ఉత్సవంలో అతిగా మద్యం సేవించి మద్యం మత్తులో ఘర్షణ కాగా కొందరు వ్యక్తులు కర్రతో దాడి చేసి హత్య చేశారు. మృతుడికి నర్సయ్య కు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నట్లు సమాచారం పోలీసులు ఘటనా స్థలానికి డాగ్ స్క్వాడ్ ఫింగర్ ప్రింట్ స్క్వాడ్ చేరుకొని దర్యాప్తు చేశారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మృతుని బామ్మర్ది రాజును విచారించి అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు సి.ఐ. నటేష్ తెలిపారు. జిల్లా ఎస్పీ సూచనతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేయడంతో హత్య జరిగిన 8 గంటల్లో హంతకున్ని పట్టుకున్నట్లు పట్టణ సీఐ నటేశ్ తెలిపారు.

## ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో పలు క్లిష్టమైన

### పోలింగ్ కేంద్రాలను సందర్శించిన మెట్పల్లి డి.ఎస్.పి




**ఇబ్రహీంపట్నం నవంబర్ 06 (ప్రజామంటలు):** రానున్న తెలంగాణ అసెంబ్లీ సాధారణ ఎన్నికల దృష్ట్యా మండల పరిధిలోని ఇబ్రహీంపట్నం, వర్ష కొండ, ఎర్దండి, యామాపూర్ గ్రామాలలోని క్లిష్టమైన పోలింగ్ కేంద్రాలను మెట్టుపల్లి డిఎస్పీ శ్రీ వి రవీంద్రారెడ్డి గారు సందర్శించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్సై ఉమాసాగర్ తో పలు సూచనలు చేయడం జరిగింది.

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహణకు రాజకీయ పార్టీలు జిల్లా యంత్రాంగానికి సహకరించాలి

### వ్యయ పరిశీలకులు ఆశిష్



**జగిత్యాల నవంబర్ 06 (ప్రజామంటలు):** ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా నిర్వహణకు రాజకీయ పార్టీలు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు షీల్ ఆశిష్ అన్నారు. సోమవారం రోజున కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, అదనపు కలెక్టర్ లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాధ్యతతో ఎన్నికలు నిర్వహించవలసి ఉంటుందని,ఎన్నికలకు సంబంధించిన రూల్స్, నిబంధనలు ప్రతీ ఒక్కరు చదవాలని, ప్రతీ విషయం తెలుసుకోవలసి ఉండాలని తెలిపారు. పోటీ చేసే అభ్యర్థి 40 లక్షలకు మించి ఖర్చు చేయకూడదని, అంతకంటే మించితే డిస్ క్వాలిఫై అవడం జరుగుతుందని తెలిపారు. సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చని అన్నారు. ఏమైనా ఫిర్యాదులు ఉంటే 7780137501 లేదా తెలియ చేయవచ్చని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ, సి విజిల్ పై జిల్లాలో స్వీప్ కార్యక్రమం క్రింద విస్తృత ప్రచారం నిర్వహించామని, జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులు, యువతకు ఆప్ పై అవగాహన కల్పించి సుమారు 15 వేల మంది సి విజిల్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. అంతకు ముందు జిల్లాలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర, అదనపు ఎస్పీ ప్రభాకర్, ఇతర శాఖల అధికారులు, నోడల్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తుల్జా భవానీ దేవాలయ పునర్నిర్మాణ ప్రారంభ వేడుకలు



**సనత్ నగర్ నవంబర్ 06 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ ఐడీహెచ్ కాలనీలోని శ్రీ తుల్జా భవానీ దేవాలయ పునర్నిర్మాణ ప్రారంభోత్సవ వేడుకల్లో భాగంగా రెండో రోజు ఆదివారం ఒగ్గు పటాలు నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీ తుల్జాభవానీ అమ్మవారి సన్నిధానంలో ఒగ్గు కళాకారులు తమ గాత్రంతో ఒగ్గు పాటలను ఆలపించి, అమ్మవారికి పూజలు చేశారు. అమ్మవారి ఆలయం ఎదుట రంగు, రంగులతో ఆకర్శణీయంగా పెద్ద పట్నం వేశారు. మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ సొంత నిధులతో శ్రీతుల్జా భవానీ ఆలయాన్ని పునర్నిర్మించారు. పూజ కార్యక్రమాల్లో ఆలయ ఫౌండర్ ప్రెసిడెంట్ శేట్ల అంబికా ముదిరాజ్, జనరల్ సెక్రటరీ రజనీష్, వాసవి, మాధవి, జ్యోతి ప్రసన్న, యాదలక్ష్మీ, పృథ్వీరాజ్, పరమేశ్, దీప, శోభన్, సాయి కుమార్, నగేశ్, యువరాజ్, వెంకటేశ్,భక్తులు పాల్గొన్నారు. సోమవారం శ్రీతుల్జా భవానీ అమ్మవార్లకు బోనాలు సమర్పించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అవకాశం కల్పించండి

### తెలంగాణ ఉద్యమ నేత అన్నం ప్రవీణ్



**జమ్మికుంట నవంబర్ 06 (ప్రజామంటలు):** జమ్మికుంట మండలం లోని నాగారం గ్రామంలో విద్యార్థి నాయకులు అన్నం ప్రవీణ్, పర్లపెల్లి నాగరాజు బృందం గ్రామంలో గడపగడపకు చేరుకుని కాంగ్రెస్ 6 గ్యారెంటీలు ప్రచారం చేశారు.

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలు:

1. మహాలక్ష్మి ద్వారా ప్రతీ నెల ప్రతీ మహిళకు 2500, 500లకే గ్యాస్ సిలిండర్, టిఆర్‌సి బస్సుల్లో ఉచిత ప్రయాణం, 2. రైతు భరోస ద్వారా రైతులకు కౌలు రైతులకు 15000 ల రూపాయలు, కూలీ రైతులకు 12000 ల రూపాయలు, వరి పంటకు 500 బోనస్, 3. గృహ జ్యోతి ద్వారా ప్రతీ కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 4. ఇందిరమ్మ ఇండ్ల ద్వారా ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం 5 లక్షలు, ఉద్యమాకారుకు 250 గజాల ఇంటి స్థలం, 5. యువ వికాసం ద్వారా విద్యార్థులకు 5 లక్షలు విద్యా భరోస కార్డు, ప్రతీ మండలంలో తెలంగాణ ఇంటర్నేషల్ స్కూల్, 6. చేయూత ద్వారా 4000ల నెల వారి ఫింఛన్, మరియు 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా... ప్రతి ఇంటికి వివరిస్తూ ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వోడితెల ప్రణవ్ గారికి మద్దతిస్తామని ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామని మాట ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గడపగడపకు వెళ్తామని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రజాభివృద్ధి కార్యక్రమాలను ప్రజలందరికీ వివరిస్తామని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని విద్యార్థి నాయకులు అన్నం ప్రవీణ్, పర్లపెల్లి నాగరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నం ప్రవీణ్, పర్లపెల్లి నాగరాజు, పోతరాజు రాజు, బిజిగిరి శ్రీకాంత్, గడ్డం దీపక్, ఏబూసి అజయ్, ఇటుకాల గణేష్, పచ్చిమట్ల భాను, బుర్ర సాయిరాం, వెంకటేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నుండి ప్రశంస పత్రాలు అందుకున్న గొల్లపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థులు



**గొల్లపెల్లి నవంబర్ 06 (ప్రజామంటలు):** ఆదర్శ పాఠశాల గొల్లపల్లికి చెందిన యాభై మంది విద్యార్థులు, ఆంగ్ల ఉపాధ్యాయుడు జి.వి రమణ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రశంస తో కూడిన పత్రాలను అందుకున్నారు. ఈ ప్రశంస పత్రాలను సోమవారం రోజున పాఠశాలను సందర్శించిన ప్రిన్సిపాళ్ళ పర్యవేక్షక బృందం చేతుల మీదుగా స్వీకరించారు. పరీక్ష పే చర్చలో ఎనిమిది అంశాలపై పత్ర సమర్పణ చేసినందుకు విద్యార్థులకు, ఈ విద్యార్థులకు మార్గదర్శనం చేసిన ఆంగ్ల ఉపాధ్యాయులు జి.వి. రమణకు ఈ ప్రశంస పత్రాలు అందుకున్నారు. జిల్లా ఆదర్శ పాఠశాలల పర్యవేక్షణ బృందం చైర్మన్ సరితాదేవి, ప్రిన్సిపాళ్లు నాగ సుధారాణి, సుంకర రవి, బుచ్చన్న, శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ ఈరవేని రాజ్ కుమార్ కూడా ఈ పర్యవేక్షణ బృందంలో ఒక సభ్యుడుగా ఉన్నారు. తమ విద్యార్థులు ప్రధానమంత్రి నుండి ప్రశంస పత్రాలు పొందడం సంతోషకరవని, ఇది విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక బృందంతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ నగేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com